www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 131   శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026,   పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## 22ఏ భూముల వ్యవహారంపై
# కొత్త కమిటీ

● పలు జిల్లాల్లో భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై విచారణకు ప్రభుత్వం నిర్ణయం




**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** తెలంగాణలో 22ఏ భూముల వ్యవహారంతో పాటు పలు జిల్లాల్లోని భూములకు సంబంధించిన అక్రమాలు, నిబం ధనల ఉల్లంఘనలపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 16న శాసనసభలో 22ఏ భూముల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ అనంతరం మరింత లోతైన పరిపాలనా విచారణ అవసరమని ప్రభుత్వం నిర్ణయించింది.కమిటీకి కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ ఎ. శ్రీదేవసేన అధ్యక్షురాలిగా వ్యవహరించనున్నారు. రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సభ్యులుగా ఉంటారు. సంబంధిత జిల్లాలకు

మిగతా2లో...



## నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

- మంత్రి దామోదర కీలక ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ప్రతి ఆస్పత్రి కూడా ఫైర్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ మెయింటనెన్స్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పటిష్టంగా అమలు చేసేలా సమగ్ర గైడ్‌లైన్స్ రూపొందించాలని అధికారులను రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులు, సిబ్బందిని సురక్షితంగా తరలించేలా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో నెల రోజుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీల ఆడిట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆస్పత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్, స్ట్రక్చరల్ సేఫ్టీలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇక నుంచి ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీలపై ప్రతి ఆరు నెలలకోసారి, భవనాల నిర్మాణ పటిష్టతపై

మిగతా2లో...

# వెల్‌కమ్...కామ్రేడ్

● జిన్‌పింగ్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం ● స్వయంగా ఆహ్వానించిన ట్రంప్



**వాషింగ్టన్ సెప్టెంబర్ 24 :** వాణిజ్యం, సాంకేతికత, తైవాన్, ఇరాన్ వంటి అంశాలపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాలో చైనా అధినేత జిన్‌పింగ్ పర్యటన ప్రారంభమైంది. అగ్ర రాజ్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పరీక్ష పెట్టే మూడు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్‌కు

మిగతా2లో...

## దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ.. పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబం ధించిన అనర్హత వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దానం నాగేందర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని ప్రకటిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించినట్లు పేర్కొంటున్నా రు. ఒక రాజకీయ పార్టీ నుంచి ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం మరో పార్టీ

మిగతా2లో...




## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

- ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

**హైదరాబాద్:సెప్టెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే సర్ సర్వే పై కేంద్ర ఎన్నికల కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయని జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రధాన ఎన్నికల మిగతా2లో...

## నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

- మహబూబ్‌నగర్ జిల్లాలో విషాదం



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు బాలురు నీటి సంపుల్లో పడి మృతి చెందారు.నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్రలో బీహార్‌కు చెందిన ఎనిమిదేళ్ల ఆర్యన్ నీటి సంపులో పడి మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మరో ఘటనలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం తిరుమలగిరికి చెందిన 13 ఏళ్ల హనుమంతు కొండారెడ్డిపల్లి

మిగతా2లో...

# జూరాలకు కృష్ణా జలాలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం పంటలను కాపాడటంతో పాటు తాగునీటి అవసరాలు తీర్చేందుకు కృష్ణా జలాలను జూరాల ప్రాజెక్టుకు విడుదల చేయించినట్లు రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గురువారం వనపర్తి కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కృష్ణా జలాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు, తాగునీటి అవసరాల కోసం సుమారు 18.19 టీఎంసీల నీరు అవసరమవుతుందని తెలిపారు.ప్రస్తుతం జూరాలలో ఉన్న సుమారు 7 టీఎంసీల నీటితో పాటు కర్ణాటక నుంచి వచ్చే నీరు, ఇతర వరద

మిగతా2లో...

## ఆయిల్‌పామ్ రైతులకు దెబ్బ

- సుంకం తగ్గింపుపై మంత్రి తుమ్మల ఆగ్రహం



**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బ తీసేలా కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు రైతులను ఆయిల్ పామ్

మిగతా2లో...

## 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

- కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే






## నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

● దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు ● పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్ట బోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువా రం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు

మిగతా2లో...

శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్:సెప్టెంబర్ 24 :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించారని డిప్కే ఆరోపించారు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, ఎవరు ఓటు వేయాలి , ఎవరు వేయకూడదు అనే విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయిస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 13 కోట్లకు పైగా ఓట్లు తొలగించబడ్డాయి. ఇది చిన్న సంఖ్య కాదు, ఈ తొలగింపు మొత్తం ఓట్లలో సుమారు 13–14 శాతానికి సమానమని తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్‌మెంట్‌ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమ నం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షం గా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# నెల రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికోసారి ఆడిట్‌లు నిర్వహించాలనీ, ఆడిట్‌లో గుర్తించిన లోపాలను నివేదికలకే పరిమితం చేయకుండా నిర్దిష్ట టైమ్‌బాండ్‌తో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **సమగ్ర గైడ్‌లైన్స్, చెక్‌లిస్ట్‌తో జీవో** ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీకి సంబంధించి అన్ని అంశాలను కవర్ చేసేలా సమగ్ర గైడ్‌లైన్స్, స్టాండర్డ్ చెక్‌లిస్ట్‌తో ప్రత్యేక జీవో జారీకి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఫైర్ అలారం, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్స్, హైడ్రెంట్స్, స్ప్రింక్లర్ సిస్టమ్, ఫైర్ వాటర్ లైన్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్స్, ఎమర్జెన్సీ లైటింగ్, ఎలక్ట్రికల్ ప్యానెల్స్, వైరింగ్, డీజీ సెట్లు, ఏసీ యూనిట్లు, ఆక్సిజన్ సప్లై వ్యవస్థలు తదితర అంశాలతో పాటు ఎమర్జెన్సీ రెస్పాన్స్, ఎవాక్యుయేషన్ ప్రోటోకాల్స్‌ను కూడా చెక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. ప్రతి ఆస్పత్రిని కూడా సెన్సిటివ్, నాన్–సెన్సిటివ్ జోన్లుగా విభజించాలనీ, సెన్సిటీవ్ జోన్లలో ప్రత్యేక భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి సిబ్బందికి క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

# 22ఏ భూముల వ్యవహారంపై కొత్త కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన అంశాలను పరిశీలించే సమయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు కూడా కమిటీలో భాగస్వాములుగా వ్యవహరించనున్నారు. **పలు అంశాలపై సమగ్ర విచారణ** కమిటీ కేవలం 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ భూములు, మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనాం, అటవీ భూములు, భూసేకరణ, పునరావాసం, నీటి వనరులు, వాటి పరీవాహక ప్రాంతాలు, భూ రికార్డులకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలించనుంది. చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారిక ఆదేశాల ఉల్లంఘనలు జరిగాయా అనే అంశాన్ని పరిశీలించి బాధ్యతను నిర్ధారించడంతో పాటు అవసరమైన చర్యలను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. విచారణకు అవసరమైన పత్రాలు, రికార్డులు, సమాచారాన్ని ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా, జిల్లా కలెక్టర్ల నుంచి, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఆధీనంలోని ఇతర సంస్థల నుంచి కోరే అధికారం కమిటీకి ప్రభుత్వం కల్పించింది. అవసరాన్ని బట్టి నిర్దిష్ట అంశాలపై మధ్యంతర నివేదికలను కూడా సమర్పించవచ్చు. తుది నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి అందించాలని ఆదేశించింది. **పలు జిల్లాల్లోని భూములపై దృష్టి** ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివిధ జిల్లాల్లోని పలు భూ వ్యవహారాలను పరిశీలనకు చేర్చినట్లు నివేదికలు వెల్లడించాయి. సిద్దిపేట, రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల్లోని భూములకు సంబంధించిన అంశాలు ఇందులో ఉన్నట్లు సమాచారం. ఇందులో మాజీ ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, అనుబంధ వ్యక్తులు లేదా సంస్థలకు సంబంధించిన భూములపై వచ్చిన ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇవి విచారణలో పరిశీలించాల్సిన ఆరోపణలు మాత్రమేనని, కమిటీ తుది నిర్ధారణ చేయాల్సి ఉంది. **గతంలో మరో కమిటీ ఏర్పాటు** ఇదిలా ఉండగా, 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ 18న మరో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి భూపరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేశ్‌కుమార్ అధ్యక్షుడిగా, న్యాయశాఖ కార్యదర్శి పాపిరెడ్డి, రిజిస్ట్రేషన్లు–స్టాంపుల శాఖ ఉన్నతాధికారి రాజీవ్‌గాంధీ హనుమంతు సభ్యులుగా నియమితులయ్యారు. 22ఏకు సంబంధించిన 12 రకాల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించడం ఆ కమిటీ ప్రధాన ఉద్దేశం. తాజాగా ఏర్పాటు చేసిన కమిటీ మాత్రం 22ఏ అంశం తో పాటు పలు రకాల భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించనుంది. దీంతో రాష్ట్రంలో భూములకు సంబంధించిన వివాదాలు, నిషేధిత జాబితా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, భూ రికార్డుల అంశాలపై ప్రభుత్వం విస్తృతంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ఆయిల్‌పామ్ రైతులకు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సాగు వైపు ప్రోత్సహిస్తూ.. మరో వైపు విదేశీ పామాయిల్ దిగుమతులకు అనుకూలంగా సుంకాన్ని తగ్గించడం ద్వంద్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. క్రూడ్ పామాయిల్ పై మొత్తం దిగుమతి సుంకాన్ని 16.5 శాతం నుంచి 11 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ పామాయిల్ కు పోటీ ప్రయోజనం పెరిగి, దేశీయంగా ఆయిల్‌పామ్ గెలల ధరలపై ఒత్తిడి పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని కోరుతున్న సమయంలో కేంద్రం సుంకాన్ని తగ్గించడం బాధ్యతారాహిత్యమైన నిర్ణయమన్నారు. ఆయిల్ పామ్ సాధారణ సీజనల్ పంట కాదని, రైతులు ఏళ్లపాటు పెట్టుబడులు పెట్టి సాగు చేసే దీర్ఘకాలిక పంట అని తుమ్మల తెలిపారు. మొక్కలు నాటిన వెంటనే ఆదాయం రాదని, నీరు,ఎరువులు,నిర్వహణపై నిరంతరం ఖర్చు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇలాంటి పంటకు మార్కెట్, ధరల విషయంలో విధాన పరమైన స్థిరత్వం అవసరమన్నారు. దిగుమతి విధానాల్లో తరచూ మార్పులు చేస్తే రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో 88 వేలకు పైగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. పెట్టుబడి రాయితీలు, మొక్కల విస్తరణ,డ్రిప్ ఇరిగేషన్, మౌలిక వసతులు, ప్రాసెసింగ్ యూనిట్లు, రిఫైనరీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేంద్రం కూడా ఎన్‌ఎంఇఓపి పథకం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ ఉత్పత్తిని పెంచి, వంట నూనెల దిగుమతులపై ఆధార పడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఒక వైపు సాగు విస్తరణకు లక్ష్యాలు నిర్దేశిస్తూ, మరో వైపు దిగుమతులను ప్రోత్సహించే విధానాలు తీసుకోవడం వల్ల రైతుల్లో నమ్మకం దెబ్బ తింటుందని అన్నారు. తాజా ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస హామీ ధర కల్పించాలన్నది రాష్ట్ర రైతుల దీర్ఘకాలిక డిమాండ్ అని తుమ్మల తెలిపారు.



# సింగరేణిలో రూ.1600 కోట్ల బొగ్గు కుంభకోణం

**హైదరాబాద్,సెప్టెంబర్ 24 :** సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని, అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తీవ్ర స్థాయిలో మండిపడింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తదితర నేతలు గురువారం సింగరేణి సీఎండీకి వినతి పత్రం సమర్పించారు. గతంలో 70 మిలియన్ టన్నులున్న ఉత్పత్తి ఇప్పుడు 58కి పడిపోవడం, థర్మల్ ప్లాంట్ కు నాసిరకం బొగ్గు సరఫరా చేస్తూ పొరుగు రాష్ట్రాలకు మేలైన బొగ్గును అమ్ము కోవడం వల్లే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం తలెత్తిందని వారు ఆరోపించారు. సంస్థలో ఏకంగా రూ.1600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయం కావడంపై సీఏజీతో సమగ్ర విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్లాంట్లకు తక్షణమే నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

# వెల్‌కమ్...కామ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనస్వాగతం పలికారు. మూడు సంవత్సరాల తర్వాత అమెరికాలో జిన్‌పింగ్ జరుపుతున్న తొలి పర్యటన పెద్ద పురోగతిని అందిస్తుందన్న అంచనాలు లేకపోయినప్పటికీ ఇరు దేశాల మధ్య 11 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. నవంబరులో ఈ ఒప్పందం కాలపరిమితి ముగియాల్సి ఉండగా వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ వరకూ దీనిని పొడిగించాలని అంగీకారానికి వచ్చామని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్‌తో బెస్సెంట్ జరిపిన తాజా చర్చల అనంతరం ఒప్పందం పొడిగింపుపై అంగీకారం కుదిరింది.

# జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ప్రతిపక్షాలు తమ విమర్శలను తీవ్ర తరం చేశాయి. తాజాగా బీజేపీ, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్లను దొంగిలిస్తున్నారని, దీనివల్ల ఎంపీలు చేసిన చట్టాలు చట్టవిరుద్ధం అవుతాయని ఆయన అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ..కుమార్‌ను దేశద్రోహిగా అభివర్ణించారు.

ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం "నాశనం అవుతుంటే" కాంగ్రెస్ మౌనంగా చూస్తూ ఉండదని హెచ్చరించారు.

# దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తరఫున కొనసాగుతున్న అంశం ఈ వ్యవహారంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. పార్టీ మార్పు నేపథ్యంలో దానం నాగేందర్ అనర్హతకు సంబంధించిన పిటిషన్‌పై హైకోర్టు గతంలో విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు కారణాలు లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసినట్లు సమాచారం.

ఒక పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి అనంతరం మరో పార్టీకి మారడం, దానికి సంబంధించిన అనర్హత నిబంధనలు చట్టసభ సభ్యులకు వర్తిస్తాయని కోర్టు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. చట్టసభ సభ్యుల పార్టీ మార్పులకు సంబంధించిన అంశాల్లో రాజ్యాంగంలోని పదో షెడ్యూల్, అనర్హత నిబంధనలు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ వ్యవహారంపై వెలువడిన సుప్రీంకోర్టు నిర్ణయం రాజకీయ, న్యాయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

# నీటి సంపుల్లో పడి ఇద్దరు బాలుర మృతి

(మొదటి పేజీ తరువాయి)

శివారులో నీటి సంపులో పడిన మేకను రక్షించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. బంధువులు బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా,

అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# జూరాలకు కృష్ణా జలాలు

(మొదటి పేజీ తరువాయి)

జలాలను జాగ్రత్తగా వినియోగిస్తే పంటలు, తాగునీటి అవసరాలను తీర్చవచ్చన్నారు. డిస్ట్రిబ్యూటరీల వారీగా సమానంగా నీటిని విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. లష్కర్లు, ఇతర సిబ్బందిని వినియోగించి ఆన్–ఆఫ్ పద్ధతిలో క్రమబద్ధంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. రైతులకు ముందుగానే వారాబందీపై సమాచారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. నవంబర్ 27 వరకు ఈ విధానంలో నీటిని విడుదల చేస్తే వానాకాలం పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. **కర్ణాటక సీఎంకు ధన్యవాదాలు** కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించిన అనంతరం ఎమ్మెల్యేల బృందం కర్ణాటకకు వెళ్లి నీటి విడుదలపై చర్చించిందని జూపల్లి తెలిపారు. అనంతరం జూరాలకు కృష్ణా జలాలు విడుదల చేయించినందుకు కర్ణాటక సీఎంకు జిల్లా రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకుండా అందుబాటులో ఉన్న నీటిని అత్యవసర ప్రాంతాలకు వినియోగించాలని మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు సూచించారు. కోయిల్‌సాగర్ నింపేందుకు రెండు మోటార్లు వెంటనే ఆన్ చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది. ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు.ఈ తీర్పు ఒక్క కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశం మాత్రమే కాదని.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చట్టవ్యతిరేకంగా అనుసరిస్తున్న పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు ఇది ఓ గుణపాఠమని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకోవడం.. వారికి మంత్రిపదవులు ఇవ్వడం తెలంగాణ రాజకీయాల్లో ఈ రెండు పార్టీలు ఓ దురదృష్టకరమైన సంస్కృతిగా మార్చారని మండిపడ్డారు. ప్రజా తీర్పును కాలరాయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో పోటీ పడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులను విమర్శించడం అధికారంలోకి వచ్చాక అదే ఫిరాయింపులను ప్రోత్సహించడం ఈ రెండు పార్టీల రాజకీయ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రజా తీర్పును తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాల రాస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలకు సుప్రీంకోర్టు తీర్పు స్పష్టమైన హెచ్చరిక అని తెలిపారు.దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి అనర్హత కారణంగా ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఖైరతాబాద్ ప్రజలు.. అవకాశవాద, స్వార్థ, ఫిరాయింపు రాజకీయాలకు వ్యతిరేకంగా తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం రానుందని అన్నారు.

# లక్ష్మీదేవి పేట అంగన్ వాడి సెంటర్ లో పోషణ మాస (పోషకాహార వారోత్సవాలు)







**(లక్ష్మీదేవిపేట)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**

ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపివో శిరీష మేడం అండ్ వెంకటాపూర్ సెక్టర్ సూపర్వైజర్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి సఖి టీచర్స్ శిరీష అండ్ స్రవంతి అంగన్వాడి టీచర్స్ రజిని సబిత గీత తల్లుల కమిటీ మెంబర్స్ గర్భిణీ స్త్రీలు బాలింతలు టి హెచ్ ఆర్ పిల్లలు ప్రీస్కూల్ ఆధ్వర్యంలో పోషణ మహా అంటే ప్రజల్లో పౌష్టికాహారం ఆరోగ్యం పరిశుభ్రత పోషకాహార లోపం నివారణపై అవగాహన కల్పించే కార్యక్రమం ముఖ్యంగా గర్భిణీ బాలింతలు చిన్నారులు కిషోర్ బాలికలకు సరైన పోషణ పై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం సమతుల్య ఆహారం తీసుకోవడం పిల్లలకు తగిన పోషకాహారం అందించడం తల్లిపాల ప్రాముఖ్యత ఆకుకూరలు పండ్లు పప్పులు, ధాన్యాలు వంటి పోషకాహారాలు వినియోగం వ్యక్తిగత పరిశుభ్రత చేతులు శుభ్రంగా కడుక్కోవడం పిల్లలు ఎదుగుదల బరువు ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషణ పై అవగాహన సురక్షితమైన తాగునీరు పరిశుభ్రమైన ఆహారం ,పోషకాహారం ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు ప్రతి బిడ్డకు, గర్భిణీ దశ నుండి పిల్లల రెండు సంవత్సరాల వయసు కాలపరిమితి వెయ్యి రోజుల పరిమితి అత్యంత కీలకమైన దశ తల్లులకు అవగాహన కల్పించినాము శిశు సంరక్షణ ఆహార అలవాట్లపై ఇంట్లో తయారు చేసుకునే అంగ న్వాడి సెంటర్ లో ఇచ్చే ఆహారము వినియోగించుకోవాలని బయట దొరికే జంక్ ఫుడ్ అనారోగ్యాల పాలైతాయని చిన్నపిల్లలని మొబైల్స్ కు దూరం ఉంచాలని తల్లుల ఆధ్వర్యంలో పోషణం మాసము రంగ రంగ వైభవంగా లక్ష్మీదేవిపేట అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ మద్దెల సంధ్య హెల్పర్ గస్వరూప పోషణ మాస ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది

# మైనర్ బాలికను రక్షించిన శశికుమార్‌కు సీపీ సన్మానం

**సమయస్ఫూర్తితో స్పందించి చిన్నారిని కాపాడిన శశికుమార్‌కు అభినందనలు**



**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**

మైనర్ బాలికను ప్రమాదం నుంచి రక్షించి, నిందితుడిని పోలీసులకు అప్పగించిన శశికుమార్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేశ్ అభినందించి సన్మానించారు.ఆగస్టు 16న రెండేళ్ల మైనర్ బాలికపై అత్యాచారానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి నుంచి శశికుమార్ ధైర్యంగా చిన్నారిని రక్షించారు. మార్గంలో వెళ్తున్న సమయంలో బాలిక అరుపులు వినిపించడంతో వెంటనే స్పందించిన శశికుమార్ అక్కడికి చేరుకుని చిన్నారిని సురక్షితంగా కాపాడటంతో పాటు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేశ్ శశికుమార్‌ను గంగారం చెరువు వద్దకు పిలిపించి శాలువాతో సత్కరించారు. సమయస్ఫూర్తితో స్పందించి చిన్నారిని రక్షించిన శశికుమార్‌ను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్పందిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు.శశికుమార్ చూపిన ధైర్యం, మానవత్వం అభినందనీయమని, ఆయన చూపిన చొరవ ఇతరులకు స్ఫూర్తిదాయకమని సీపీ డాక్టర్ ఎం. రమేశ్ తెలిపారు.

# రామప్పకు ముప్పు రాకుండా... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సాగాలి!

- వెంకటాపూర్ వద్ద ఓపెన్‌కాస్ట్ గని ప్రతిపాదనపై ఆందోళన
- ప్రపంచ వారసత్వ సంపదకు ప్రమాదం లేకుండా శాస్త్రీయ అధ్యయనాలు చేయాలి
- భూగర్భ జలాలు, వ్యవసాయం, ప్రజల జీవనోపాధికి భరోసా కల్పించాలి
- ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్న డిమాండ్












**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)**

ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామప్ప దేవాలయం... తెలంగాణకు మాత్రమే కాకుండా దేశానికే గర్వకారణమైన చారిత్రక వారసత్వ సంపద. యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, పరిసర ప్రాంతాల సహజ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఇలాంటి సున్నితమైన ప్రాంతానికి సమీపంలో వెంకటాపూర్ వద్ద ఓపెన్‌కాస్ట్ గని ఏర్పాటు ప్రతిపాదన తెరపైకి రావడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

**300 మీటర్ల లోతు తవ్వకాలపై ప్రశ్నలు!**

ప్రతిపాదిత గనిలో భారీ స్థాయిలో తవ్వకాలు జరిగితే భూగర్భ జలాలపై ఎలాంటి ప్రభావం పడుతుంది? రామప్ప చెరువు, స్థానిక తాగునీటి వనరులు, సాగునీటి వ్యవస్థపై దాని ప్రభావం ఎంతమేర ఉంటుంది? సుమారు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు చేపడితే భూగర్భ జలాల స్థాయిలో మార్పులు సంభవించే అవకాశాలపై సమగ్ర శాస్త్రీయ అధ్యయనం జరిగిందా? అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.వ్యవసాయంపై ఆధారపడే రైతులకు నీరు అత్యంత కీలకం. భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడితే పంటలు, పశుపోషణ, గ్రామీణ జీవనోపాధిపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల గని ఏర్పాటు విషయంలో కేవలం ఆర్థిక ప్రయోజనాలను కాకుండా స్థానిక ప్రజల దీర్ఘకాలిక జీవనోపాధిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. బ్లాస్టింగ్ ప్రకంపనలపై భయాందోళనలుఓపెన్‌కాస్ట్ గనుల్లో భారీ యంత్రాల వినియోగంతో పాటు బ్లాస్టింగ్ వంటి కార్యకలాపాలు జరిగే అవకాశం ఉంటుంది. అలాంటి ప్రకంపనలు రామప్ప వంటి చారిత్రక కట్టడాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది అత్యంత కీలకమైన అంశంగా మారింది.శతాబ్దాల చరిత్రను మోస్తున్న రామప్ప దేవాలయ నిర్మాణం, శిల్పకళ, పరిసర వారసత్వ ప్రాంతాలపై ఎలాంటి ప్రమాదం లేదని శాస్త్రీయంగా నిర్ధారించాల్సిన అవసరం ఉంది. కేవలం అంచనాలు లేదా సాధారణ నివేదికల ఆధారంగా కాకుండా, నిపుణుల సమగ్ర అధ్యయనం, భూకంప--ప్రకంపన ప్రభావ అంచనా, పర్యావరణ అధ్యయనం వంటి అంశాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రజల మాట వినకుండా అభివృద్ధి ఎలా?**

అభివృద్ధి అవసరమే. కానీ అభివృద్ధి పేరుతో ప్రజల జీవనాధారాలు, నీటి వనరులు, పర్యావరణం, చారిత్రక సంపదకు నష్టం కలిగితే అది భవిష్యత్ తరాలకు తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉంటుంది.

గని ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలు, నీటి వనరులపై అధ్యయనాలు, రామప్ప దేవాలయంపై ప్రభావం వంటి అంశాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలని డిమాండ్ వినిపిస్తోంది. స్థానిక గ్రామాల ప్రజలు, రైతులు, పర్యావరణ నిపుణులు, పురావస్తు--వారసత్వ నిపుణులు, ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**రామప్పను కాపాడాలి... ప్రజలను ఆదుకోవాలి!**

రామప్ప దేవాలయం కేవలం ఒక ఆలయం కాదు... తెలంగాణ చరిత్రకు, కాకతీయుల శిల్పకళకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చిన వారసత్వ చిహ్నం. అదే సమయంలో రామప్ప పరిసరాల్లో నివసించే ప్రజల జీవనం, వ్యవసాయం, నీటి వనరులు కూడా అంతే విలువైనవి.

అందువల్ల అభివృద్ధి కావాలి... కానీ రామప్పకు ముప్పు లేకుండా, ప్రజలకు నష్టం లేకుండా అనే విధానంతో అధికారులు ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు. రామప్ప వారసత్వ ప్రాంతానికి ఎలాంటి ప్రమాదం లేదని, నీటి వనరులు దెబ్బతినవని, ప్రజల జీవనోపాధికి ముప్పు ఉండదని శాస్త్రీయంగా నిర్ధారించే వరకు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా పూర్తి స్థాయి అధ్యయనాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.రామప్పను కాపాడటం అంటే చరిత్రను కాపాడటం...ప్రజల జీవనాధాను కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటం.అభివృద్ధి పేరుతో ఈ రెండింటిలో ఏదీ బలికాకుండా నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే!

# రూ.1,75,000 లకు లడ్డుని గెలుచుకున్న కాకతీయ స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు




**కూకట్పల్లి,ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**

కూకట్‌పల్లి పాపారాయుడు నగర్‌లోని కాకతీయ స్కూల్ డైరెక్టర్ పెండ్యాల తిరుపతి రావు వినాయక చవితి ఉత్సవాల్లో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పాల్గొని రూ.1,75,000/-లకు లడ్డూను దక్కించుకున్నారు.భక్తిశ్రద్ధల మధ్య జరిగిన ఈ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను దక్కించుకున్న పెండ్యాల తిరుపతి రావు కి నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన పూజారికి హెల్మెట్ అందజేత

**రోడ్డు భద్రతపై తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల అవగాహన**

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా స్పందించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్న సాయిబాబా పూజారి నిరంజన్ పాండేకు ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు హెల్మెట్ అందజేశారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని అవగాహన కల్పించారు.హెల్మెట్ ధరించడం కేవలం నిబంధన పాటించడం మాత్రమే కాదని, ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణకు కీలకమని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. వాహనదారులు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రహదారి భద్రతకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా నిరంజన్ పాండేకు హెల్మెట్ అందజేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసుల చర్యను పలువురు అభినందించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని 13 ఏళ్ల బాలిక మృతి

**-- స్కూటీపై తల్లితో కలిసి వెళ్తుండగా ప్రమాదం.. వెనుక నుంచి ఢీకొన్న బస్సు**



**బాలానగర్ సెప్టెంబర్ 25 ( పీపుల్స్ న్యూస్)**
తల్లితో కలిసి స్కూటీపై వెళ్తున్న 13 ఏళ్ల బాలికను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో విషాదకరంగా మృతి చెందిన ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది.

బాలానగర్ సీఐ జి. ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పెన్నం మస్త్యా పవని ప్రపూర్ణ తన కుమార్తె నవ్యశ్రీ (13), పెన్నం శెట్టి రాజు కుమార్తెతో కలిసి స్కూటీపై హెచ్ఏఎల్ నుంచి మీరా అకాడమీ వైపు వెళ్తున్నారు. సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో నర్సాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గంలో, ఎస్ఎంఆర్ వినయ్ క్యాపిటల్ ఎదురుగా ఉన్న సాయి రాజ్ కమర్షియల్ కిచెన్ ఎక్విప్‌మెంట్స్ సమీపానికి చేరుకున్నారు. అదే సమయంలో కుషాయిగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (నంబర్ ౦+090597) వెనుక నుంచి వచ్చి స్కూటీని ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి స్కూటీపై వెనుక కూర్చున్న బాలిక రోడ్డుపై పడిపోగా, బస్సు ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే సమీపంలోని వారు బాలికను చికిత్స నిమిత్తం బీబీఆర్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యుడు బాలికను పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు

## నిరుపేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**-కాంగ్రెస్ నాయకులు సాయి ఓంకార్ గౌడ్..**



**హైదరాబాద్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్**
నిరుపేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి సాయి ఓంకార్ గౌడ్ అన్నారు. గురువారం, మలక్ పెట్ నందు ఆస్మాన్ ఘడ్ డివిజన్ నందు, ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి, నిరుపేదలకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. అనంతరం సాయి ఓంకార్ గౌడ్ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం శ్రామిస్తానని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సాయి ఓంకార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో, బీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అశ్వక్ ఖాన్, సీనియర్ నాయకుడు బాబు శ్రీనివాస్ సురేందర్ రెడ్డి, సంగి రెడ్డి డి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు సోహైల్, గోపాల్ శ్రీనివాస్ శంకర్ నర్సింగ్, ముసారంబాగ్ డివిజన్ అధ్యక్షుడు సాయి ధర్మేంధర్, రాజు రాము తదితరులు పాల్గొన్నారు.

## 'రెవెన్యూ'పై పనిభారం..

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాల వరుసతో రెవెన్యూ శాఖ అధికారులపై పనిభారం రోజురోజుకూ పేరుకపో తోంది. ఏడాదిన్నర కాలంగా కొత్త పథకాలు, ప్రత్యేక సర్వేలు, భూ సంబంధిత కార్యక్రమాలు, క్షేత్రస్థాయి తనిఖీలు, నిరంతర సమీక్షలతో అధికారులు విశ్రాం తి లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. ఒక కార్యక్రమం పూర్తి కాకముందే మరో కార్యక్రమం ప్రారంభం కావడంతో రెవెన్యూ యంత్రాంగం ఊపి రి సలపని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్లు అధికారు లు వాపోతున్నారు.– బహుముఖ పనుల్లోనూ..రెవెన్యూ శాఖ ప్రస్తుతం కేవలం దైనందిన పరి పాలనకే పరిమితం కాకుండా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న బహుముఖ పనుల్లో కీలక పాత్ర పోషిస్తోంది. సాదాబైనామా దరఖాస్తుల పరి శీలన, రెవెన్యూ సదసుస్సల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, భూ భారతి దరఖాస్తుల నమోదు, ప్రస్తుతం అత్యంత ప్రాదాన్యతగా సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కాగా, తాజాగా భూ రీసర్వే ప్రారంభమైంది. వీటికితోడు ప్రజాప్రతినిధుల పర్యటనల ఏర్పాట్లు, ఉన్నతాధికారుల ఆకస్మిక తని ఖీలు, నిరంతరాయంగా ప్రత్యేక నివేధికల సమర్పణ లో బిజీగా విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. అంతే కాకుండా వీటితో పాటు విద్యార్థుల సర్టిఫికెట్ల జారీ, రిజిస్ట్రేషన్లు, భూ తగాదాలు వంటి కార్యక్రమాలే కాకుండా ప్రస్తుతం 22ఏ నిషేధిత భూముల సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.– రెండు రెవెన్యూ డివిజన్లలో..కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో రెండు రెవెన్యూ డివిజన్లలో 15 తహసీల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల్లో 400మందికి పైగా అధికార, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఏడాదిన్నర కాలంగా తీవ్రమైన పని ఒత్తిడి కారణంగా అధికారులు శారీరక, మానసిక, అనా రోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలనే ఒత్తిడి పెరిగిందని, నిద్రలేమి, తీవ్ర మానసిక ఆందోళన, రక్తపోటు వంటి సమస్యలు పెరిగిపోతు న్నాయని అధికారుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలున్నా సెలవు తీసుకోకుండా విధులకు హాజరు కావాల్సి వస్తోందని చెబుతున్నారు.– తీరిక లేని పనులతో..నిరంతర విధులతో తమ వ్యక్తిగత జీవితాన్ని పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. పిల్లల చదువులు, వారి అవసరాలను పట్టించుకునే తీరిక దొరకడం లేదని ఆరోపిస్తున్నారు. బంధువుల శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలకు హాజరై నెలలు గడుస్తుందని అధికారులు చెబుతున్నారు. కుటుంబ సభ్యులు కూడా మనోవేధనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9గంటలకే కార్యాలయానికి చేరుకుంటే రాత్రి 11దాటినా విధులు ముగియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఎవరి నుంచి ఫోన్ వస్తుందో ఏ సమస్యపై తక్షణ మే నివేదిక ఇవ్వాల్సి వస్తుందో తెలియని ఆందోళ నలో బతుకుతున్నామని వాపోతున్నారు. సమీక్షలు, రాత్రివేళల్లో కాకుండా నిర్ణీత కార్యాలయ వేళల్లోనే ముగించాలని కోరుతున్నారు. ఖాళీగా ఉన్న కాన్ఫరెన్స్‌లతో సగం సమయం అయిపోతుందని పలువురు అధికారులు ఆవేదన చెందుతున్నారు. ౨ దూరంగా గడపాల్సిన పరిస్థి తులు ఉన్నాయంటూ వాపోతున్నారు. సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్‌లను రాత్రివేళల్లో కాకుండా నిర్ణీత కార్యాలయ వేళల్లోనే ముగించాలని కోరుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సిబ్బంది కొరత తీర్చాలని కోరుతున్నారు. అన్ని రకా ల సర్వేలు, పథకాల బాధ్యతలను కేవలం రెవె న్యూ పైనే కాకుండా పలు శాఖలను భాగస్వామ్యం చే యాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గర్భిణీ దశ నుండి పిల్లల రెండు సంవత్సరాల వయసు కాల పరిమితి1000 రోజుల పరిమితి అత్యంత కీలకం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి,సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి**









**(వెంకటాపూర్)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ గర్భిణీ దశ నుండి పిల్లల రెండు సంవత్సరాల వయసు కాల పరిమితి1000 రోజుల పరిమితి అత్యంత కీలకం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి,సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి అన్నారు. గురువారం లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలోగల రాజేశ్వరరావు అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి టీచర్ కొండ మాధవి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మి, గ్రామ సర్పంచ్ బొమ్మ కంటి వంశావతి, ఉప సర్పంచ్ కొండ తిరుపతి, సఖి టీచర్స్ శిరీష , స్రవంతి , అంగన్వాడి టీచర్స్ రజిని, సబిత, గీత గర్భిణీ స్త్రీలు బాలింతలు, టిహెచ్ ఆర్ పిల్లల తల్లులు ఆధ్వర్యంలో పోషకాహారము, శశి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. గర్భిణీ దశ నుండి పిల్లల రెండు సంవత్సరాల వయసు కాల పరిమితి1000 రోజుల పరిమితి అత్యంత కీలకమైన దశ అని,తల్లులకు అవగాహన కల్పించారు.శిశు సంరక్షణ అర అలవాట్లపై ఇంట్లో తయారు చేసుకునే అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే ఆహారము వినియోగించుకోవాలని అని పేర్కొన్నారు.బయట దొరికే జంక్ ఫుడ్ అనారోగ్యాల పాల్ అయితారని తల్లులకు తెలిపారు. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించారు. రాజేశ్వరరావు పల్లె అంగన్వాడి టీచర్ కొండ మాధవి హెల్పర్ ఇనగంటి దివ్య బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు 17 నామినేషన్లు.

- ●గడువు ముగిసే సమయానికి నామినేషన్ల స్వీకరణ పూర్తి.
- ●25న నామినేషన్ల పరిశీలన.
- ●రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారి డా. ధర్మ నాయక్.













**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( పీపుల్స్ న్యూస్)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు గురువారం నామినేషన్ల స్వీకరణ పూర్తయిందని ఎన్నికల అధికారి డా. ధర్మ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ నిర్వహణ కమిటీ నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.గడువు ముగిసే సమయానికి మొత్తం 17 నామినేషన్లు అందినట్లు వెల్లడించారు.ఈ నెల 25న ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లను పరిశీలించి, చెల్లుబాటైన నామినేషన్ల జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. పోటీ అనివార్యమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, లెక్కింపు పూర్తయిన అనంతరం ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి ధర్మ నాయక్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు పెన్షన్ విషయంలో లేని నిబంధనలు పేద ప్రజల వృద్యాప్య చేయూత పింఛన్ లకు ఎందుకు?

- ● తక్షణమే పేద ప్రజలకు ఇచ్చే పెన్షన్ల విషయంలో నిబంధాలను పూర్తిగా సడలించాలి.
- ●బీపీల్ కార్డు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరు చేయాలి.
- ● పెన్షన్ అనేది సమాజిక భద్రత దాన్ని పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది.
- ● ఎమ్మెల్యేలకు పెన్షన్ లు పూర్తిగా రద్దు చేయాలి .
- ● ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ.






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24( పీపుల్స్ న్యూస్)**
ములుగు వృత్తిదారులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీత కార్మికులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో నిబంధనలు పూర్తిగా సడలించాలని కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు ఎకరాల భూమి ఉన్న ఫోర్ వీలర్ వాహనం ఉన్న పెన్షన్ రద్దు చేస్తున్నారని వారు అన్నారు.ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు గెలిస్తే అన్నిసార్లు పెన్షన్ ఇస్తున్న పాలకులు వారికి పింఛన్ ల విషయంపైన నిబంధనలు పక్కనపెట్టి పేద ప్రజలకు సామాజిక భద్రత అయిన పింఛన్ల విషయంలో ఇన్ని నిబంధన పెట్టడం సరైనది కాదని వారు అన్నారు. ఈ విషయంలో తక్షణమే కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఇచ్చే పెన్షన్ల విషయంలో నిబంధన లు సడలింపు పై తీర్మానం చేసి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ మల్లూరు ఆలయాన్ని అభివృద్ధి చేయాలి.

- ఆలయ విశిష్టత, స్వామివారి గొప్పతనం ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్.
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**
మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లోని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ, క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులతో ఎవరికీ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులతో కూడిన ఆహ్లాదకర వాతావరణం ఎంతో అరుదైనదని పేర్కొన్నారు. ఇటువంటి ప్రకృతి సంపదను కొత్తగా నిర్మించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని తెలిపారు.ఆలయ పరిసరాల్లోని సహజత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల అవసరాలు, భవిష్యత్తులో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల నిలుపుదల, రాకపోకలకు అనువైన మార్గాలు వంటి సౌకర్యాలకు మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ చరిత్ర, పురాణ నేపథ్యం, స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేసేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్ర గొప్పతనం ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మాస్టర్ ప్లాన్‌ను అద్భుతంగా ఆవిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రకృతి సంపదను కాపాడుతూనే భక్తుకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, మల్లూరు క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, కల్యాణ మండపం, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు.

అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆలయ ఈ ఓ వీరస్వామి,తహసిల్దార్ రవీందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం.

- అడవిలోనూ అద్భుత ప్రతిభ.. పట్టణ విద్యార్థులకు దీటుగా మామిడిగూడెం చిన్నారులు.
- ఉత్తమ గురువులు...
- విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చగలరు.
- మామిడిగూడెం, కొమరం భీమ్‌నగర్ కాలనీల్లో నూతన పాఠశాలలను ప్రారంభించిన...
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**
మారుమూల గిరిజన గూడాల్లోని చిన్నారులకు విద్యను చేరువ చేసి, నాణ్యమైన విద్యావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ఏటూరునాగారం మండలం మామిడిగూడెం గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సమకూర్చిన 15 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, కొమరం భీమ్‌నగర్ కాలనీలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.5 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో ఏర్పాటు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశంలో ఎక్కడ పుట్టినా, ఎక్కడ పెరిగినా ప్రతి చిన్నారికి చదువుకునే అవకాశం ఉండాలన్నారు. పాఠశాలలు, రహదారులు, విద్యుత్ సౌకర్యం లేని మారుమూల అటవీ ప్రాంతాల్లోనూ విద్యకు ఆటంకం కలగకుండా అవసరమైన చోట కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గుత్తికోయ ఆదివాసీ గూడెమైన మామిడిగూడెంలో పరిమిత సౌకర్యాల మధ్య విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రతిభ ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో పాటలు, కథలు, సంభాషణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారని ప్రశంసించారు. పట్టణ ప్రాంతాల విద్యార్థులకు దీటుగా గిరిజన చిన్నారులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు ఇర్ప మధు, సారంగం సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.పట్టుదల కలిగిన గురువు విద్యార్థుల జీవితాలను మార్చగలరని, దేశానికి గొప్ప శాస్త్రవేత్తలు, విద్యావంతులు, ఉన్నత వ్యక్తులను అందించగల శక్తి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థుల కోసం సమయాన్ని కేటాయిస్తూ సరైన మార్గదర్శనం అందించే గురువులు వారి జీవితాల్లో శాశ్వత ముద్ర వేస్తారని మంత్రి పేర్కొన్నారు.జిల్లాలో విద్యావ్యవస్థ బలోపేతానికి పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, విద్యాశాఖ అధికారుల కృషిని మంత్రి అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించి, వారి చదువుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.మామిడిగూడెంలో త్వరలో బోరు మంజూరు చేసి తాగునీటి సదుపాయం కల్పించడం తోపాటు సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.మంజూరైన రహదారుల నిర్మాణానికి అటవీ అనుమతులు పొందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా మన్నారు. అటవీశాఖ సహకారంతో అంబులెన్సులు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించేలా మార్గాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు.అంతకుముందు పాఠశాల విద్యార్థులతో మంత్రి ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఏటూరునాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణబాబు, తహసీల్దార్, మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో కొబ్బరికాయ కొట్టగా పువ్వు ప్రత్యక్షం: భక్తుల హర్షం



**దేవరకొండ 24సెప్టెంబర్**
దేవరకొండ పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గురువారం ఓ ఆసక్తికర,శుభకరమైన సన్నివేశం చోటుచేసుకుంది.1వ వార్డు పరిధిలోని వినాయక మండపంలో కొలిచిన విఘ్నేశ్వరుడిని 'పోలీస్ నిఘా' దేవరకొండ రిపోర్టర్ పులిజా ల గోవర్ధన్ దర్శించుకుని భక్తిశ్రద్ధల తో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.?అనంతరం స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయ కొట్టగా, లోపల సంపూర్ణంగా వికసించిన కొబ్బరి పువ్వు ప్రత్యక్షమైంది. వినాయక నిమజ్జనం సందర్భంగా పూజా సమయంలో కొబ్బరికాయలో పువ్వు రావడం అత్యంత శుభసూచకమని,ఇది విఘ్నేశ్వరుడి సాక్షాత్కార అనుగ్రహమని స్థానిక భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.?విషయం తెలుసుకున్న కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొబ్బరి పువ్వును దర్శించుకోవడంతో మండపం వద్ద ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది.గణనాథుడి కృపతో దేవరకొండ పట్టణ ప్రజలందరికీ అంతా మంచి జరగాలని, సర్వ విఘ్నాలు తొలగి సుఖశాంతులు చేకూరాలని పులిజాల గోవర్ధన్ ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మండప నిర్వాహకులు, స్థానిక కాలనీ భక్తులు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్‌లో ముంపు ప్రాంతాల ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



**ఖమ్మం సెప్టెంబర్ 24**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజీవ్‌నగర్‌లో నిన్న, ఇవాళ కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన 4వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఏఈ శ్రీ మాన్య , మేనేజర్ సుధీర్ తో కలిసి రాజీవ్‌నగర్‌లోని ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన ప్రాంతాలను పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేశారు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే గవర్నమెంట్ హైస్కూల్‌కు తరలించి, వారికి అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు
ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పనితి సైదులు ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపామురళీకృష్ణ ,ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు పాలేటి నరసింహారావు వేముల రత్నాకర్ ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ ఉయ్యూరు రామకృష్ణ తదితరులుస్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 :** గ్రామాల అభివృద్ధికి గ్రామసభలలో అవసరమైన పనులను గుర్తించి అభివృద్ధి చర్యలు చేపట్టే ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి సంబంధితశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో వీబీజీ రాంజీ పథకం ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ కింద అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వీబీజీ రాంజీ పథకం ద్వారా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలన్నారు. గ్రామాల్లో జనాభా పెరుగుదల, గ్రామాలు విస్తరిస్తున్నందున ప్రజలకు అవసరమయ్యే పనులను గుర్తించాలని తెలిపారు. వీబీజీ రాంజీ పథకం కింద 370 రకాల పనులు చేపట్టవచ్చున్నారు. అవసరమైన పనులను గుర్తించాలని చెప్పారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని చెప్పారు. అభివృద్ధి ప్రణాళికలో వారు భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించడంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారావు, డీపీవోభిక్షపతి, సంబందితశాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని గొడవెల్లి వద్ద పెద్దవాగు వినాయక నిమజ్జన ప్రదేశాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయకులను తీసుకువచ్చే మార్గంలో వర్షాల వల్ల రహదారి బురదమయంగా మారిందన్నారు. రహదారపై గుంతలను పూడ్చాలన్నారు. నిమజ్జన ప్రదేశం వద్ద వెలుతురు ఉండేలా అవసరమైతే జనరేటర్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని పోలీసు బందోబస్తు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, కమీషనర్ అంజయ్య, తహసిల్ధార్ రీయాజ్‌ఆలీ తదితరులు పాల్గొన్నారు

# జీతాలు పెంచండి.. లేదంటే బస్సులు బంద్!

**పెరిగిన నిత్యావసర ధరలతో ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్ల తిప్పలు యాజమాన్యాలకు వినతిపత్రం.. 28న సమ్మెకు దిగుతామని హెచ్చరిక**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 24**

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా తమ జీతభత్యాలను పెంచాలని ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బస్సు యజమానులకు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుత జీతాలతో కుటుంబాలను పోషించడం భారంగా మారిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతను నిర్వర్తిస్తున్నప్పటికీ, తమ శ్రమకు తగిన వేతనాలు అందడం లేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో చాలీచాలని జీతాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.తమ కష్టాన్ని గుర్తించి యాజమాన్యాలు వెంటనే జీతభత్యాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని యూనియన్ అధ్యక్షుడు సయ్యద్ ఏజాస్, జనరల్ సెక్రటరీ వాహెద్, మైమద్ ఇస్రత్ అహమ్మద్‌తో పాటు యూనియన్ సభ్యులు కోరారు. తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈ నెల 28న ప్రైవేట్ బస్సులను నిలిపివేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు:జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమురం భీం, సెప్టెంబర్ 24**

ప్రభుత్వ కార్యాలయాలలో విధుల పట్ల సమయపాలన పాటించని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా పౌరసరఫరాల శాఖ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్, విద్య, రహదారులు భవనాలు, ఖజానా, గిరిజన సంక్షేమ, పరిశ్రమలు, పర్యాటక, ఆడిట్, వైద్య ఆరోగ్య శాఖల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొన్ని కార్యాలయాలలో అనుమతి లేకుండా గైర్హాజరు, కొన్ని కార్యాలయాలలో సమయపాలన పాటించని వైనాన్ని గుర్తించి సంబంధిత శాఖల సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల ఖచ్చితంగా సమయపాలన పాటించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**టేకుమట్ల, సెప్టెంబర్ 24:** టేకుమట్ల గ్రామానికి చెందిన తిప్పనవేని సదయ్య తల్లి తిప్పనవేని భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు పరామర్శించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. భద్రమ్మ మృతికి సంతాపం తెలిపి, ఆమెకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, బొల్లు సరోత్తం రెడ్డి, మందల రాజేందర్ రెడ్డి, వేమ వీరయ్య పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో సీపీ రమేష్ పర్యవేక్షణ

**నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి.. అధికారులకు ఆదేశాలు**

















**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**

గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సైబరాబాద్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. యం. రమేష్ గురువారం స్వయంగా పరిశీలించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావివ్వకూడదని అధికారులను ఆదేశించారు.నార్సింగి నెట్లంపూర్ చెరువు, కోకాపేట చెరువు, అమీన్పూర్ పరిధిలోని రాయసముద్రం లేక్, సాకి చెరువు, పటాన్‌చెరు, చందానగర్‌లోని గంగారం చెరువుతో పాటు నార్సింగి, పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను సీపీ రమేష్ సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

**ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు**

నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని తెలిపారు.

**శాఖల సమన్వయంతో విధులు**

పోలీసులతో పాటు విద్యుత్, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే విధంగా అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

**ఆకతాయిలు, దొంగలపై ప్రత్యేక నిఘా**

నిమజ్జనాలను ఆసరాగా చేసుకుని ఆకతాయితనానికి పాల్పడేవారు, దొంగతనాలకు పాల్పడే ముఠాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సీపీ స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా గమనించి, నేరాలకు పాల్పడే వారిని గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నిమజ్జనం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సీపీ రమేష్ అధికారులకు స్పష్టం చేశారు.

# ప్రజా అనుకూల ట్రాఫిక్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

**- ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు**







**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**

వాహనదారులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రజా అనుకూల ట్రాఫిక్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని సీపీ తనిఖీ చేసి, డివిజన్ పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రత, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై మరింత అవగాహన కల్పించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారికి మరింత చేరువగా ఉండాలని సూచించారు.

**కాలనీల్లోనూ ట్రాఫిక్ సమస్యలపై దృష్టి**

ప్రధాన రహదారులు, ఆర్టీరియల్ రోడ్లతో పాటు నివాస కాలనీలు, అంతర్గత రహదారుల్లోనూ ట్రాఫిక్ సమస్యలు, అక్రమ పార్కింగ్, ఆక్రమణలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని సీపీ ఆదేశించారు. వీటి కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పీక్ అవర్స్‌లో విజిబుల్ పోలీసింగ్**

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ స్పష్టం చేశారు. ముఖ్యమైన ప్రాంతాలు, జంక్షన్ల వద్ద ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బంది స్పష్టంగా కనిపించేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. తద్వారా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించడంతోపాటురహదారిభద్రతను మరింత పెంచాలని సూచించారు.

**రద్దీ జంక్షన్ల అభివృద్ధికి సమన్వయం**

కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న జంక్షన్లను గుర్తించి వాటి అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీపీ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి, మెరుగుదల చర్యలు చేపట్టి, సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం కొనసాగేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, ఇతర సంస్థలతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రజలు, ప్రభుత్వ శాఖలు, ఇతర భాగస్వాములకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా వినూత్నమైన, ఆచరణాత్మకమైన, ఫలితాల ఆధారిత ట్రాఫిక్ కార్యక్రమాలను చేపట్టాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ పోలీసింగ్ ప్రజలకు కనిపించేలా, స్పందించేలా ఉండాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో డీసీపీ ట్రాఫిక్-1 కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్‌తో పాటు ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు. తనిఖీ సందర్భంగా సీపీ జారీ చేసిన సూచనలను సమర్థవంతంగా అమలు చేస్తామని అధికారులు తెలిపారు. రహదారి భద్రత, సాఫీగా ట్రాఫిక్ రాకపోకలు, ప్రజలకు సౌకర్యం, ప్రజా అనుకూల ట్రాఫిక్ పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

- ●గ్రామసభల తీర్మానాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి
- ●తాగునీరు, రహదారులు, ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ●సంక్షేమ పథకాలు అర్హులందరికీ సకాలంలో అందాలి
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**
గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధికి చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను మంత్రి అనసూయ సీతక్క పంపిణీ చేశారు.అనంతరం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, పంచాయతీ నిధుల వినియోగంపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి తీర్మానాలు చేయాలని సూచించారు. పనుల అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రజల సమక్షంలో నిర్ణయించాలని, చేపట్టిన పనుల వివరాలను గ్రామసభలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు అత్యవసరమైన పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.తాగునీటి ట్యాంకుల మరమ్మతులు, పైపులైన్ల ఏర్పాటు, ఇతర తాగునీటి పనులను వేగంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు ఉపయోగపడే పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వాగులపై చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలు, భూగర్భ జలాల పెంపునకు బోరుబావుల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు.
గ్రామాన్ని కన్నతల్లిలా భావించి పంచాయతీ కార్యదర్శులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి సూచించారు. గ్రామాల్లోని ప్రతి సమస్యపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికతోపాటు గ్రామాభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను పారదర్శకంగా రూపొందించాలని ఆదేశించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని శుక్రవారం నుంచి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులు లేని అర్హులకు దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. పింఛన్ దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఉన్నతాధికారులకు పంపాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య, మండల ప్రత్యేక అధికారి డీపీవో వెంకయ్య, తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బద్రు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఊరపోచమ్మ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**టేకుమట్ల, సెప్టెంబర్ 24:** మండలంలోని దుబ్యాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఊరపోచమ్మ దేవాలయ నూతన కమిటీని గ్రామ పెద్దలు,ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవాలయ అభివృద్ధి,ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు ఆలయ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సంగి చంద్రయ్య,ఉపాధ్యక్షులుగా గస్కంటి సంపత్,బండారి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సంగి సంపత్, సంయుక్త సలహాదారుగా సంగి మహేందర్, కోశాధికారిగా ధన్యం పెల్లి సతీష్ ఎన్నికయ్యారు. సాంస్కృతిక శాఖ బాధ్యతలను ఆర్ముళ్ళ రాజు,గుడి పరిశుభ్రత శాఖలో సంగి ఐలయ్య, మోరే రాములు, సలహాదారులుగా సంగి సమ్మయ్య,ప్రచారకర్తలుగా సంగి నాగేష్,ఆరుముల్ల రాజు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి, ఆరుముల్ల బంగారి,సంగి రాజయ్య,సంగి సమ్మయ్య, సంగి లింగయ్య,సంగి శంకర్,ఆరుముల్ల వెంకటయ్య,సంగి నరసయ్య,మోరే రాజయ్య, మోరే సమ్మయ్య,గసికంటి రవి,సంగి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఐక్యతను చాటుదాం



**టేకుమట్ల.సెప్టెంబర్ 24** ఈనెల 27న యాదగిరిగుట్టలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 9వ మహాసభ పోస్టర్‌ను గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బొడ్డు తిరుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం,సంక్షేమం కోసం ఉద్యమకారులంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు.మహాసభలో ఉద్యమకారుల ఐక్యతను చాటేందుకు టేకుమట్ల మండలంలోని ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా నాయకులు కత్తి సంపత్, నేరెళ్ల రామకృష్ణ,దొడ్ల కోటేశ్వర్,జక్కుల కిరణ్, ఆది రఘు,సాదా మహేందర్,వైనాల రవీందర్, వరుదాచారి,చేపూరి రత్నాకర్,నిమ్మల స్వామి, లక్ష్మీనారాయణ, సర్వోత్తమ్ రెడ్డి,రాజయ్య,కుమార్ స్వామి,ప్రసాద్,సర్వోత్తమ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.ం

# పింఛన్ల దరఖాస్తుల వెరిఫికేషన్ నేడు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 24 :** గ్రామంలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వెరిఫికేషన్ ప్రక్రియను గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాగెల్లి జ్యోతి--ప్రకాష్ తెలిపారు. వెరిఫికేషన్ అధికారి గ్రామానికి రానున్న నేపథ్యంలో దరఖాస్తుదారులకు సంబంధిత వార్డు సభ్యులు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు.దరఖాస్తుదారులు నిర్ణీత సమయానికి ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన పత్రాలతో అందుబాటులో ఉండాలని కోరారు. అర్హులైన వారికి పింఛన్ ప్రయోజనం చేకూరేలా చేపట్టే వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# వృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు

- ●వృద్ధుల సంరక్షణపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలి
- ●రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (పీపుల్స్ న్యూస్)**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులతో వృద్ధుల ముఖాముఖి కార్యక్రమాలు, నాటి ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు, యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
అక్టోబర్ 1న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే జిల్లా స్థాయి వయోవృద్ధుల దినోత్సవానికి వృద్ధులతోపాటు వారిని సంరక్షించే కుటుంబ సభ్యులు సైతం హాజరు కావాలని కోరారు. వృద్ధుల అవసరాలు, సమస్యలను గుర్తించి వారి సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ ప్రేమలత, వయోవృద్ధుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాల వాలంటీర్స్ కి దక్కిన అరుదైన గుర్తింపు



**మంచిర్యాల, సెప్టెంబర్ 24**
2017-18 గాను రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత ను మంచిర్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ కి అవార్డు ని అందజేశారు.గురువారం కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం లో జాతీయ సేవాపథకం స్వర్ణోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.గత సంవత్సరం రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొన్న వాలంటీర్స్ కి అవకాశం కల్పించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఉన్న వివేకవర్ధిని డిగ్రీ కళాశాల వాలంటీర్స్ కి పాల్గొనే అవకాశం దక్కింది.వాలంటీర్స్ తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బోనాల పండుగ పాటకి చక్కటి డాన్స్ తో అలరించారు. తెలంగాణ సంప్రదాయ పండుగను కళ్ళకు కట్టినట్లు చూపించిన వాలంటీర్ ని వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి,రిజిస్ట్రార్ రామచంద్రం అభినందించారు.ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో. వి రామచంద్రం , మాజీ కోఆర్డినేటర్ ప్రో. జ్యోతి , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రో.ఈసం నారాయణ, వివేకవర్ధిని ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి షరీనా , వాలంటీర్స్ పాల్గొన్నారు.

# బాలానగర్ పరిధిలో బీహార్ ప్లంబర్ మిస్సింగ్

**- పని కోసం బీహార్ రాష్ట్రం నుండి నగరానికి వచ్చిన ఓ ప్లంబర్ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.**



**బాలానగర్ సెప్టెంబర్ 25 ( పీపుల్స్ న్యూస్)**
బాలానగర్ సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లోని తేత్రేట్ జిల్లాకు చెందిన ముకేష్ సింగ్ (39) తన ముగ్గురు మిత్రులతో కలిసి ఉపాధి నిమిత్తం ఈ నెల సెప్టెంబర్ 2న హైదరాబాద్ వచ్చారు. బాలానగర్ డీమార్ట్ సమీపంలో ఉన్న 'ఏ2ఏ' కంపెనీలో వీరు పనికి కుదిరారు. రెండు రోజుల పాటు కంపెనీలోనే పనిచేసిన అనంతరం, ముకేష్ మిత్రులు పని నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లగా, ముకేష్ మాత్రం అక్కడే ఉన్నాడు.ఈ నెల 7వ తేదీ సాయంత్రం సుమారు 7' గంటల సమయంలో పని ముగించుకుని కంపెనీ సూపర్‌వైజర్ శివ, మరికొందరు సిబ్బందితో కలిసి ముకేష్ బాలానగర్ ప్రధాన రహదారి వరకు కలసి వచ్చాడు. ఆ తర్వాత నుంచి ముకేష్ సింగ్ ఆచూకీ లభించకపోవడంతో పాటు ఆయన మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయింది. ఎంత వెతికినా సమాచారం లేకపోవడంతో ఆందోళన చెందిన ముకేష్ కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని, సిసిటివి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు.చిత్రంలో ఉన్న వ్యక్తి లేదా ముకేష్ సింగ్‌కు సంబంధించిన ఎలాంటి ఆచూకీ తెలిసినా వెంటనే తమకు 9490617114 / 8019133291 సమాచారంఅందించాలని బాలానగర్ సీఐ ప్రశాంత్ ప్రజలను కోరారు

## జాతకంలో 'ఏలినాటి శని' ఉందా? - శనివారం ఇలా చేస్తే దోషాలు తొలగి, శుభ ఫలితాలు!

మనలో చాలా మందిని ఎక్కువగా భయపెట్టే జాతక దోషాల్లో ఒకటి ఏలినాటి శని. అప్పటివరకు సాఫీగా సాగిపోతున్న జీవితంలో ఒక్కసారిగా ఎదురుదెబ్బలు తగులుతున్నా, ఎంత కష్టపడినా ఫలితం దక్కకుండా మానసిక ఆందోళనలు వెంటాడుతున్నా 'నాకు ఏలినాటి శని నడుస్తోందా?' అని భయపడటం సహజం. అసలు ఏడున్నర సంవత్సరాల పాటు సాగే ఈ శని ప్రభావం నిజంగానే అంత భయంకరమైందా? లేక జీవితాన్ని సరైన దారిలో పెట్టే ఒక గుణపాఠమా? ఈ ఏలినాటి శని గురించి పూర్తి వివరాలు, దాని వెనుక ఉన్న అసలు రహస్యాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఏలినాటి శని గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదంటున్నారు జ్యోతిష్య పండితులు. ఎందుకంటే ఇది ప్రతి ఒక్కరి జీవితంలో ముప్పై సంవత్సరాలకోసారి తప్పనిసరిగా వచ్చి ఏడున్నరేళ్లు ఉంటుందని చెబుతున్నారు. నిజానికి శనిని తిట్టుకోనవసరం లేదంటున్నారు. శని ఆయుఃకారకుడు. మందగమనుడు గనక తలపెట్టిన పనులను కాస్త ఆలస్యం చేస్తాడే తప్ప అసలు చేయకుండా ఉండడని చెబుతున్నారు. వివాహాలు, పదోన్నతులు వంటి ఏ శుభ కార్యాలైనా కేవలం శని మూలంగా ఆగవని గుర్తుంచుకోవాలంటున్నారు. అవి కావడం లేదంటే శనే కాకుండా జాతకంలో ఇతర గ్రహ ప్రభావాలు కూడా ఉంటాయనే విషయాన్ని గమనించాలని సచిస్తున్నారు పండితులు.

'శని' ప్రభావం ఎలా ఉంటుంది?

ఏలినాటి శని ప్రభావం ఏడున్నర సంవత్సరాలు ఉంటుంది. ఏలినాటిని ఏడునాడు అని కూడా అంటారు. నాడు అనగా అర్ధభాగం అని అర్థం. జాతకచక్రంలో 12 రాశులు ఉంటాయి. గ్రహాలు ఆయా రాశుల్లో ప్రవేశించిన టైమ్?లో గ్రహ ప్రభావం స్టార్ట్ అవుతుంది. శని గ్రహం 12, 1, 2 స్థానాల్లో ప్రవేశిస్తుంది. ఒక్కోస్థానంలో శని రెండున్నర సంవత్సరాలు ఉంటాడు. దీంతో మొత్తంగా ఏడున్నర ఏళ్లు శని ఉంటాడని అర్థం. శనిని పాపగ్రహంగా చెబుతుంటారు. అందుకనే కష్టాలు కలుగుతాయి. ఈ గ్రహం మన రాశిలో ఉన్నప్పుడు ప్రాణభయం, ధనం లేకపోవడం, ఒకవేళ వచ్చినా వెళ్లిపోవడం, మంచిస్థానం నుంచి అథమస్థానానికి వెళ్లిపోవడం తదితరాలు జరుగుతాయని చెబుతున్నారు జ్యోతిష్య పండితులు.శని మన రాశిలో ప్రవేశించినా కొన్ని మంచిపనులు చేసేందుకు దోహదం చేస్తాడంటున్నారు. ఉదాహరణకు పెళ్లి, ఇంటి నిర్మాణం, ఉద్యోగం వంటివి. అయితే వీటి వెనుక చాలా ఇబ్బందులు ఉంటాయి. మ్యారేజ్ జరిగితే చాలా ఖర్చు అవుతుంది. అలాగే ఇంటి



నిర్మాణం పూర్తి చేయడమో లేక ఇంటిని కొనుగోలు చేస్తే అనంతరం ఆర్థిక వనరులకు ఇబ్బంది ఏర్పడుతుందని చెబుతున్నారు. ఒక ఉద్యోగి ఇంటిని కొనుగోలు చేస్తే అతడి నెల శాలరీ నుంచి నెలవారీగా వాయిదాలు చెల్లించవలసి ఉండటం వంటివాటితో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతుంటాయంటున్నారు.

'మేష లగ్నం' వారికి గుడ్?న్యూస్ - ఈ వారాలు బాగా కలిసొస్తాయట!

శని దోషాన్ని తగ్గించే పరిహారాలిలా!

కొన్ని పరిహారాలు పాటించడం ద్వారా శని దోష ప్రభావాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చని చెబుతున్నారు జ్యోతిష్య పండితులు.

శని దోష ప్రభావ తీవ్రతను తగ్గించుకునేందుకు విష్ణుసహస్రనామం, సుందరాకాండ పారాయణం, ఆదిత్యహృదయం, భగవంతుని ప్రార్థన చేయాల్సి ఉంటుందంటున్నారు. దీంతో పాటు తీర్థయాత్రలు, వ్రతాలు ఆచరించాలని చెబుతున్నారు.శనివారం రోజు అరచేతి వెడల్పున్న నల్లవస్త్రంలో నల్ల నువ్వులను మూటలా కట్టి శనీశ్వరుడికి దానితో దీపారాధన చేయాలి. లేదా నవగ్రహాలకు తొమ్మిదిసార్లు ప్రదక్షిణచేసి, శనిదేవుడికి నువ్వుల నూనెతో దీపం వెలిగించినా ఫలితం ఉంటుందంటున్నారు. తొమ్మిది వారాలు ఇలా చేస్తే దోషాలు, కష్టనష్టాలు దూరమవుతాయన్నది శాస్త్రవచనం.ఏలినాటి శని దోషం నుంచి ఉపశమనం పొందడానికి పరమేశ్వరుని పంచాక్షరీ మంత్రాన్ని జపించాలి. పక్షులకు ఆహారం వేయాలని సూచిస్తున్నారు.

ముఖ్యంగా కాకులకు ఆహారం పెడితే మంచిదంటున్నారు. ఆవులకు ఆహారం వేయడంతో పాటు నల్ల చీమలకు చక్కెర వేయడం వంటి కార్యాలతో శని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని చెబుతున్నారు.

యాచకులు, దివ్యాంగులకు పెరుగన్నం పెట్టినా శని తీవ్రత తగ్గుతుందని చెబుతారు పెద్దలు. అన్నింటికన్నా మనస్సును స్థిరంగా, పవిత్రంగా ఉంచుకొని ఆ పరమేశ్వరుని ఆరాధనలో ఉంటే ఏ గ్రహ ప్రభావమూ మనపై పడదంటున్నారు. ఏలినాటిశని దోష నివారణకు ఈ పరిహారం కూడా చాలా బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అదేంటంటే, ఇనుముతో ఒక చిన్న శని విగ్రహాన్ని తయారు చేయించాలి. తర్వాత దాన్ని మట్టికుండ లేదా ఇనుపపాత్రలో ఉంచాలి. దాని మీద నల్లటి క్లాత్ కప్పి, పూలూ గంధంతో పూజించి నువ్వులు, పులగంతోపాటు శక్తికొద్దీ దానం చేస్తే ఏలినాటి శని నివృత్తి అవుతుందని సూచిస్తున్నారు జ్యోతిష్య పండితులు.ముఖ్యగమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. అంతే కానీ, వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవనే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

## 'ముడతలు, నల్లటి వలయాల'తో ఇబ్బంది పడుతున్నారా? - ఈ నేచురల్ టిప్స్ ట్రై చేయండి!



: ఈ రోజుల్లో ఒత్తిడి, కాలుష్యం కారణంగా చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం ఒక పెద్ద సవాలుగా మారింది. అయితే, ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడమే కాకుండా, మన దైనందిన జీవితంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా చర్మాన్ని సహజంగా మెరిపించుకోవచ్చు. రోజ్? వాటర్, తేనె, బాదం నూనె చర్మ సంరక్షణకు తోడ్పడతాయి. రోజ్? వాటర్ చర్మానికి తాజాదనాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అలాగే, తేనె, బాదం నూనె చర్మంలోని తేమను నిలిపి ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మ సంరక్షణలో ఎలా సహాయపడతాయి : తేనె సహజమైన హ్యూమెక్టెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలో తేమను నిలిపి ఉంచడానికి, చర్మం మరింత మృదువుగా కనిపించడానికి సహా యపడుతు ంది. బాదం నూనె ఎమోలియంట్‌గా పనిచేస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. అలాగే రోజ్ వాటర్ చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఈ ప్రయోజనాలు చర్మం మొత్తం రూపాన్ని తాత్కాలికంగా మెరుగుపంచవచ్చు.ఎలా ఉపయోగించాలి : రోజ్?వాటర్, బాదం, తేనె పదార్థాలను కొద్ది పరిమాణంలో తీసుకుని బాగా మిక్స్ చేసి, శుభ్రమైన చర్మంపై పల్చటి పొరలా అప్లై చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసేటప్పుడు కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత, చల్లటి నీటితో మెల్లగా కడిగేసుకోవాలి. ముఖ్యంగా, దీనిని అప్లై చేసేటప్పుడు లేదా తొలగించేట ప్పుడు కళ్ల కింద ఉండే సున్నితమైన చర్మాన్ని ఎప్పుడూ గట్టిగా రుద్దకూడదు.బరువు తగ్గినప్పుడు శరీరంలోని కొవ్వు ఏమవ ుతుంది? - తెలిస్తే ఆశ్చర్యపోతారు!ఎల్లప్పుడూ ప్యాచ్ టెస్ట్ చేసుకోండి : ఈ మిశ్రమాన్ని ముఖంపై ఉపయోగించే ముందు, చేతి లోపలి భాగంలో లేదా చెవి వెనుక భాగంలో ప్యాచ్? టెస్ట్ చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. దురద, మంట, ఎరుపు లేదా వాపు వంటి సమస్యలు ఏవైనా వస్తున్నాయేమో కాసేపు గమనించాలంటున్నారు. ఒకవేళ చర్మంపై ఎలాంటి మంట లేదా అసౌకర్యం కలిగినా, ముఖ్యంగా సెన్సిటివ్ చర్మం ఉన్నా లేదా అలర్జీలు వచ్చే అవకాశం ఉన్నా వీటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.నల్లటి వలయాలు, ముడతలను తొలగిస్తుందా? : కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలను బాదం, తేనె, రోజ్? వాటర్? మిశ్రమం శాశ్వతంగా నయం చేయగలదని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ మిశ్రమం చర్మానికి కేవలం తాత్కాలికంగా తేమను మాత్రమే అందిస్తుందంటున్నారు నిపుణులు. నల్లటి వలయాల వెనుక జన్యుపరమైన లోపాలు, అలర్జీలు, వయసు పైబడటం, నిద్రలేమి వంటి అనేక అంతర్గత కారణాలు ఉంటాయి. కాబట్టి, కేవలం పైపూతలతోనే ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కాదంటున్నారు నిపుణులు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ప్రశాంతంగా నిద్రపోవడం, శరీరానికి తగినంత నీరు, సమతుల్య ఆహారం, ప్రతిరోజూ సన్ ?స్క్రీన్ రాసుకోవడం లాంటివి చేయా లంటున్నారు నిపుణులు. చర్మాన్ని ఎక్కువగా తాకడం లేదా గట్టిగా రుద్దడం లాంటివి చేయవద్దని చెబుతున్నారు. కళ్ల కింద నల్లటి వలయాలు, ముడతలు, మొటిమలు లేదా చర్మంపై నల్లటి మచ్చలు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించడం

## పెళ్లి, పుట్టిన రోజు వేడుకల్లో 'స్నో స్ప్రే' వాడుతున్నారా? - ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!



పుట్టిన రోజు, పండగైనా, పెళ్లి వేడుకైనా, నవరాత్రి ఉత్సవమైనా స్నో స్ప్రే వినియోగం బాగా పెరిగింది. పరిమితి దాటి ఇతరులను ఇబ్బంది పెట్టేలా వాడుతున్నారు. సందడి కోసం సరదాగా మొదలైన ఈ అలవాటు వెనక కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి.స్నో స్ప్రే సరదాగా గాల్లోకి చల్లటం వల్ల చూడ్డానికి సరదాగా ఉంటుంది. కానీ, ఈ మధ్య యువత పార్టీల వేళ నేరుగా ముఖంపై కొడుతున్నారు. ఎదుటివారు ఇబ్బంది పడుతున్నా వదలకుండా చల్లుతున్నారు. దీంతో నురగ కళ్లు, ముక్కు, నోటిలోకి వెళుతోంది. ఎదుటి వారి శరీరం, దుస్తులు, తల నిండిపోయేలా కెమికల్స్?తో కూడిన నురగను విచక్షణారహితంగా స్ప్రే చేస్తున్నారు. కేక్ కటింగ్ సమయంలో, వివాహంలో దీన్ని స్ప్రే చేస్తూ రీల్స్, వీడియోలు తీస్తున్నారు.స్నో స్ప్రే తయారీలో ఏరోసోల్, బ్యూటేన్, ప్రొపేన్ వంటి మండే స్వభావం గల రసాయనాలు ఉపయోగిస్తారు. వెలుగుతున్న కొవ్వొత్తులు, దీపాలు, బాణసంచా దగ్గర దీన్ని కొట్టినప్పుడు క్షణాల్లో మంటలు అంటుకుంటాయి.స్ప్రేలో ఉండే రసాయనాలు కంటికి తగిలితే విపరీతమైన మంట, ఎర్రబడటం, కంటి రెటీనా దెబ్బతినటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రత ఎక్కువైతే కంటిచూపునకే ప్రమాదం కలుగుతుంది.

నురగలోని రసాయనాల ఘాటు వాసన, చిన్న చిన్న రేణువులు ఊపిరితిత్తుల్లోకి వెళితే అస్తమా, అలర్జీ ఉన్నవారికి శ్వాస తీసుకోవటంలో సమస్య విపరీతమైన దగ్గు వస్తుంది. చిన్నారులు ఉన్న చోట ఇది మరింత ప్రమాదకరం.

చర్మంపై నురగ నేరుగా పడటం వల్ల అనేక అలర్జీలు, దురద, దద్దుర్లు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యలు వస్తాయి. సున్నితమైన చర్మం గల పిల్లలకు బొబ్బలు వచ్చే అవకాశం ఉంది. ఇందులోని కెమికల్స్ పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా ఇళ్లల్లో, ఫంక్షన్ హాళ్లలో గోడలు, ఫర్నిచర్ పాడవడానికి కారణమవుతాయి.వృద్ధాప్యంలో తగ్గుతున్న శారీరక బలం! - "ప్రొటీన్ లోపమే" అసలు కారణమా?కళ్లలో స్ప్రే నేరుగా పడినప్పుడ వెంటనే శుభ్రం చేయాలి. లేదా రెటీనా దెబ్బతింటుంది. మూసి ఉన్న గదుల్లో దీన్ని స్ప్రే చేస్తే ఆ వాసన పీల్చటం వల్ల తలనొప్పి, మైకం, వికారం, వాంతులు వస్తాయి. గుండె వేగం కూడా మారుతుంది. ఎక్కువ సమయం కడగకుండా నురగ చర్మంపై ఉంటే అనేక చర్మ వ్యాధులు వస్తాయి. వేడుకల్లో స్ప్రేలు దూరంగా ఉంచాలి. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సంబరాలు చేసుకోవాలి. - ఎం. శ్రీనివాసరావు, జనరల్ ఫిజీషియన్ప్రత్యామ్నాయాలు బోలెడు :స్నో స్ప్రేలకు బదులుగా సురక్షితమైన పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. రసాయనాలు, మంటలు అంటుకునే ప్రమాదం లేని రంగురంగుల కాగితం ముక్కలు గాల్లోకి ఎగిరేలా చేసే ప్రెజర్ పాపర్లు చాలా సురక్షితం. పైగా వేడుకకు రంగుల శోభను తీసుకొస్తాయి.గులాబీ రేకులు, చామంతి, మల్లెపూలు వంటి సహజమైన పూల రేకులను చల్లటం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు. చూడడానికి సంప్రదాయబద్ధంగా ఉంటుంది.పిల్లల పుట్టిన రోజు వేడుకలను, ఇతర వేడుకలకు సోప్ బబుల్స్ మిషన్లు, గన్?లు వాడవచ్చు. వాటి ద్వారా వచ్చే బుడగలు చూడడానికి చాలా బాగుంటాయి. ఫొటోల్లో కూడా అందంగా కనిపిస్తాయి.

చీకటి పడిన తర్వాత లేదా తక్కువ లైటింగ్?లో చేసే వేడుకలను ఎల్?ఈడీ స్టిక్స్, గ్లోస్టిక్స్ ఉపయోగించవచ్చు. వీటి వల్ల ఎలాంటి పొగా

## ధవళేశ్వరంలోని శ్రీ జనార్ధన స్వామి క్షేత్రం విశేషాలు- ఒక్కసారి దర్శిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం!



: గోదావరి తీరాన వెలసిన పవిత్ర వైష్ణవ క్షేత్రం శ్రీ జనార్ధన స్వామి దేవాలయం. ధవళగిరి కొండపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువైన జనార్ధనుడు. ఇది కేవలం ఒక దేవాలయం కాదు! పురాణం, చరిత్ర, ప్రకృతి, ఆధ్యాత్మికత కలిసిన మహిమాన్విత క్షేత్రం.

శ్రీ జనార్ధన స్వామి దేవాలయం

రాజమహేంద్రవరం సమీపంలోని ధవళేశ్వరం చరిత్రాత్మకంగా కాదు ఆధ్యాత్మికంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఒకవైపు మహాగోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంటే, మరోవైపు ధవళగిరి కొండపై ఒక గుహలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి భక్తులకు దర్శనమిస్తూ ఉంటారు.ఆలయ చరిత్రచాళుక్యుల కాలం నాటి పురాతన క్షేత్రంగా శ్రీ జనార్ధన స్వామి ఆలయం ఖ్యాతి చెందింది. శ్రీ జనార్ధన స్వామి ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. చాళుక్యుల కాలం నాటి శాసనాల ఆధారంగా 11వ శతాబ్దం నాటికే ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తోంది. ధవళగిరి అనే కొండపై ఆలయం వెలసినందువల్ల ఈ ప్రాంతానికి ధవళేశ్వరం అనే పేరు వచ్చిందని చెబుతారు. గోదావరి నది, ధవళేశ్వరం బ్యారేజ్, పచ్చని ప్రకృతి మధ్య కొండపై నుంచి కనిపించే సుందర దృశ్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.జనార్ధన స్వామి ఆలయం వెనుక పౌరాణిక గాథజనార్ధనుని కోసమే గోదావరి పుట్టిందా? అని అనిపించేలా ప్రచారంలో ఉన్న ఈ క్షేత్రానికి సంబంధించిన ఒక అద్భుతమైన పురాణ గాథ గురించి తెలుసుకుందాం.నారద మహర్షి పూజించిన జనార్ధనుడునారద మహర్షి ఇక్కడ జనార్ధన స్వామిని ఆరాధించేవాడని, ప్రతిరోజూ కాశీ నుంచి గంగా జలాన్ని తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేసేవాడని చెబుతారు. అయితే కలియుగంలో సాధారణ మానవులకు అది సాధ్యం కాదని భావించి, మహర్షి గౌతముని ద్వారా గోదావరి నదిని భూమి పైకి తీసుకు వచ్చాడని క్షేత్ర పురాణం చెబుతుంది. అందుకే ఈ గుహను నారద గుహగా కూడా పిలుస్తారు.

స్వామి సేవకై ఆవిర్భవించిన గోదావరి

అందుకే శ్రీ జనార్ధన స్వామి సేవ కోసం గోదావరి ఇక్కడికి వచ్చిందని భక్తుల విశ్వాసం. మహిమాన్వితమైన ఈ ఆలయ విశేషాలు చూద్దాం.ఆలయ విశేషాలుగర్భాలయంలో శ్రీ జనార్ధన స్వామి సుందర మనోహరంగా కొలువై భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఇక ఈ ప్రాంగణంలో వెలసి ఉన్న ఇతర క్షేత్రాలు ఏమిటో చూద్దాం.సంతాన ప్రాప్తి కలిగించే సంతాన గోపాల స్వామి క్షేత్రంధవళగిరి కొండపైనే ఒక చిన్న గుహలో సంతాన గోపాల స్వామి కొలువై ఉన్నారు. సంతానం లేని దంపతులు భక్తిశ్రద్ధలతో సంతాన గోపాల స్వామిని ప్రార్థిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.రామ పాద క్షేత్రం

ఈ క్షేత్రానికి శ్రీరామచంద్రుడితోనూ సంబంధం ఉందని పురాణగాథ చెబుతుంది. అందుకే రాముడి పాదముద్రలు ఉన్న రామపాద క్షేత్రంగా ఈ క్షేత్రం విరాజిల్లుతోంది. రావణ సంహారం అనంతరం బ్రహ్మహత్యా పాతక నివారణ కోసం రాముడు ఈ క్షేత్రానికి వచ్చాడని, తన వెంట వచ్చిన హనుమంతుడిని క్షేత్రపాలకుడిగా ఉండమని ఆదేశించాడని చెబుతారు. అప్పుడు హనుమంతుడు "స్వామీ! మీరు లేని చోట నేను ఎలా ఉండగలను?" అని ప్రార్థించాడట. అప్పుడు శ్రీరాముడు తన పాదముద్రలను అక్కడ వదిలి వెళ్లాడని పురాణగాథ. అందుకే ఈ ప్రాంతాన్ని "రామపాద క్షేత్రం" అని కూడా పిలుస్తారు. ఈ క్షేత్రంలో దర్శించాల్సిన ఇతర దేవాలయాలు కూడా ఎన్నో ఉన్నాయి.శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంఇక్కడ వెలసి ఉన్న పురాతన శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయం స్వయంభూ శివాలయంగా ప్రసిద్ధి. అగస్త్య మహర్షితో ఈ క్షేత్రానికి సంబంధం ఉందని స్థలపురాణం చెబుతుంది.అంకాలమ్మ -- ముత్యాలమ్మ దేవాలయం

అలాగే గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన అంకాలమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని కూడా ఇక్కడ దర్శించుకోవచ్చు.

సీతారామాంజనేయ దేవాలయాలు

ఈ క్షేత్రంలో వెలసిన శ్రీరామ, సీతాదేవి, ఆంజనేయ స్వామి ఆలయాలు కూడా దర్శనీయ స్థలాలు.క్షేత్ర పాలకునిగా హనుమ

ప్రధాన ఆలయానికి రక్షకుడిగా వెలసిన ఆంజనేయ స్వామిని భక్తులు క్షేత్రపాలకుడిగా కొలుస్తారు.ఉత్సవాలు -- ప్రత్యేక పూజలు

శ్రీ జనార్ధన స్వామి దేవాలయంలో వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం స్వామివారికి నిత్య పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ ఏకాదశి నుంచి మాఘ పౌర్ణమి వరకు శ్రీ జనార్ధన స్వామి వారి కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా నిర్వహించే రథోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇక కార్తిక మాసం, ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహిస్తారు. ఈ క్షేత్రంలో ఉత్సవ విగ్రహాలతో జరిగే గ్రామోత్సవం కూడా భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది.

ఎలా చేరుకోవాలి?రాజమహేంద్రవరం నుంచి ధవళేశ్వరంకు ప్రతి 5 నిమిషాలకు బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. ధవళేశ్వరం జగన్నాథుని దర్శనం మోక్షకారకమని భక్తుల విశ్వాసం. ఇన్ని విశేషాలు కలిగిన ఈ పవిత్ర క్షేత్రాన్ని జీవితంలో ఒక్కసారైనా దర్శించి శ్రీ జనార్ధన స్వామి వారి కృపకు పాత్రులవుదాం.ఓం నమో నారాయణాయ! జై శ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత

# అమెరికా వాయేజర్ స్కాలర్‌షిప్‌కు రిత్విక్ కొర్రపాటి ఎంపిక

- రిత్విక్ కేఆర్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డా. కొర్రపాటి సుధాకర్ వారసుడే
- అమెరికా వ్యాప్తంగా 100 మందికే అవకాశం
- మండలంలో పలువురు హర్షం



**కామవరపుకోట :** అమెరికాలోని ప్రతిష్టాత్మక ది ఒబామా చెస్కీ వాయేజర్ స్కాలర్‌షిప్ ఫర్ పబ్లిక్ సర్వీస్‌కు మండలంలోని తడికలపూడిలోని కే ఆర్ ఆర్ బ్రైట్‌మైండ్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్, డాక్టర్ గీత దంపతుల రెండో కుమారుడు కొర్రపాటి రిత్విక్ ఎంపిక య్యారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ బహుమతి విజేత బరాక్ ఒబామా, మిషెల్ ఒబామా, ఎయిర్‌బీఎన్‌బీ వ్యవస్థాపకులు బ్రయాన్ చెస్కీ కలిసి ప్రారంభించిన ఈ స్కాలర్ షిప్‌లో అమెరికా దేశ వ్యాప్తంగా 100 మందికే అవకాశం దక్కుతుంది. రెండేళ్ల నాయకత్వ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ప్రజాసేవ పట్ల ఆసక్తిఉన్న యువతను భావి నాయకులుగా తీర్చి దిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా కళాశాలల్లో రెండో సంవత్సరం పూర్తి చేసి మూడో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న లక్షలాది మంది విద్యార్థుల నుంచి కేవలం 100 మందిని మాత్రమే ఎంపిక చేస్తే.. అందులో కొర్రపాటి సుధాకర్ తనయుడు రిత్విక్ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఎంపిక కావడం విశేషం. సమాజ సేవ, ప్రజాహితం, నాయకత్వ లక్షణాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ప్రత్యేక అవకాశాలను అందిస్తుందని డాక్టర్. సుధాకర్ తెలిపారు. సమాజానికి మేలు చేయాలనే దృక్పథంతో పాటు నాయకత్వ లక్షణాలను ప్రదర్శించిన కొర్రపాటి రిత్విక్ ఈ అరుదైన అవకాశం దక్కించుకున్నారు. వాయేజర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన చిరంజీవి రిత్విక్‌కు కేఆర్ఆర్ విద్యాసంస్థల సిబ్బంది, మండలంలోని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## తీవ్ర వాయుగుండం ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలు కారణంగా నేడు (సెప్టెంబర్ 24) అంగన్వాడి సెంటర్లు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

**విజయవాడ సెప్టెంబర్ 23,2026 :** తీవ్ర వాయుగుండం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎన్‌టీఆర్ జిల్లాలోని అంగన్వాడి సెంటర్లు, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు రేపు 24.09.2026 (గురువారం) ఒక రోజు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. విద్యార్థులు రాకపోకలు సాగించే సమయంలో ఎటువంటి అసౌకర్యం లేదా ప్రమాదం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ సెలవును ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీచేయడమైనది

Day wise Rainfall (in mm) of NTR District on 23/09/2026(8:30AM - 09:00PM)

| Sl.No. | Mandal | Rainfall |
|---|---|---|
| 1 | Tiruvuru | 104.0 |
| 2 | Reddigudem | 68.8 |
| 3 | Vissannapeta | 64.2 |
| 4 | Gaddamanugu konduru | 45.4 |
| 5 | Vijayawada North | 38.8 |
| 6 | Vijayawada East | 36.8 |
| 7 | Vijayawada Central | 36.0 |
| 8 | Vijayawada West | 36.0 |
| 9 | Atlapragada konduru | 33.6 |
| 10 | Veerullapadu | 32.8 |
| 11 | Ibrahimpatnam | 32.0 |
| 12 | Vijayawada (Rural) | 31.6 |
| 13 | Gampalagudem | 31.4 |
| 14 | Mylavaram | 27.0 |
| 15 | Kanchikacherla | 23.0 |
| 16 | Nandigama | 21.4 |
| 17 | Jaggaiahpeta | 17.8 |
| 18 | Chandarlapadu | 17.8 |
| 19 | Vatsavai | 17.4 |
| 20 | Penuganchiprolu | 15.0 |
| District Total | | 730.8 |
| District Average | | 36.54 |

# వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా

ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిస్థితిని నిరంతరం తెలుసుకుంటూ మరోవైపు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆయన ఆదేశాలతో విజయవాడ అర్బన్ పరిధిలోని రోడ్లపై నిలిచిన ఎప్పటికప్పుడు ప్రత్యేక వాహనాలు, ఇంజిన్లతో తోడేస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిలేకు ండా చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. వర్షాకాల స్పందన బృందాలు సేవలందిస్తున్నాయి. కొండ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. కాలువల్లో నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా అడ్డంకులను తొలగిస్తున్నారు.



# వాగులు, వంకల వద్ద నిరంతర పర్యవేక్షణ



- వర్షాల వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ చర్యలు
- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు
- భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్

**జి.కొండూరు, సెప్టెంబర్ 24, 2026:** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, వంతెనలు, చెరువులు, ఇతర జలవనరుల వద్ద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో వాగులు, వంకల్లో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం క్షేత్రస్థాయి సుడిగాలి పర్యటనలో భాగంగా హెచ్. ముత్యాలంపాడు వంతెన, వెలగలేరు తదితర ప్రాంతాలను సందర్శించారు. వర్షాల పరిస్థితి, వాగులు--వంకల్లో నీటి ప్రవాహం, వంతెనల స్థితిగతులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా నీటి ప్రవాహం పెరిగిన సందర్భాల్లో ప్రజలు వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంతెనలు, కల్వర్టులు, రహదారుల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం గమనించాలని, ఎక్కడైనా రాకపోకలకు ఇబ్బంది లేదా ప్రమాదకర పరిస్థితి ఏర్పడే అవకాశముంటే వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, వాగులు, వంకల పరిస్థితిని స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే అత్యంత ప్రాధాన్యతగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వర్షాల పరిస్థితిని నిరంతరం అంచనా వేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా ద్వారా జారీ)

# రైతులు అపరాల సాగు పై మొగ్గు చూపాలి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**కామవరపుకోట, సెప్టెంబర్ 24 :** రైతులు అపరాల సాగు పై మొగ్గు చూపాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సూచించారు.మండలం లో కామవరపుకోట మండలంలో గురువారం సుడిగారి పర్యటన చేశారు ఈ సందర్భంగా పలువురు రైతు సోదరులతో కలసి వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఎలినీనో ప్రభావం వలన పంటలకు నష్టం ఏమైనా జరిగిందా అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం సార్వా సీజన్లో వరి పంట వేయకుండా మిగిలి పోయిన భూములలో వరికి బదులుగా అపరాలు మినుములు, పెసర వంటి పంటలు సాగు చేయాలని విత్తనాలు 80% రాయితీ మీద సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరి పంట సాగు చేయు రైతులు వరి రకాలను మార్పు చేసుకొని ఎక్కువ దిగుబడి నిచ్చే రకాలను సాగు చేయాలని తెలిపారు. రాబోవు రబీ సీజన్లో వరి పంట అనంతరం మొక్కజొన్న విత్తన పంట కింద సాగు చేయు రైతులు తప్పనిసరిగా ఆయా కంపెనీల నుండి ఒప్పందం తీసుకోవాలని, స్థానిక మండల వ్యవసాయ అధికారి వారి ద్వారా కంపెనీ వారితో మాట్లాడి ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత మాత్రమే మొక్కజొన్న విత్తన పంట కింద సాగు చేయాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఎరువులు యూరియా మరియు డిఏపి విషయంలో ఆందోళన పడవద్దని, సరిపడ యూరియా డిఏపి అందుబాటులో కలవని, ఏవన్నా ఇబ్బందులు ఉంటే స్థానిక మండల వ్యవసాయ అధికారి వారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. పామాయిల్ పంట సాగు చేయు రైతులు యూరియా వినియోగం తగ్గించాలని తెలిపారు. పామాయిల్ పంటలలో గానోడేర్మా తెగులు ఎక్కువగా ఉందని తద్వారా మొక్కలు చనిపోవడం జరుగుతుందని స్థానిక రైతులు కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై కలెక్టర్ గారు వెంటనే అధికారులు మరియు శాస్త్రవేత్తల తోటి సమావేశం ఏర్పాటు చేయిస్తామని రైతులకు తెలియపరిచినారు. రైతులు టిష్యూ కల్చర్ అరటి పంటకు రాయితీ ఒక హెక్టార్ మాత్రమే రాయితీ ఇస్తున్నారని, రాయితీ పెంచాలని కోరినారు. రైతులు రాయితీపై ముడి జింకు, జిప్సం మరియు వారాన్ సరఫరా చేయాలని కోరినారు. వ్యవసాయ మరియు ఉద్యాన పంటలకు మంచి గిట్టుబాటు ధర కొరకు పండించిన పంటను నిల్వ ఉంచుటకు రైతు సంఘాలకు కోల్డ్ స్టోరేజ్ గోదాములు నిర్మించుటకు రైతు సంఘుల కు రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. రావికంపాడు గ్రామంలో వరి పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు ప్రకృతి వ్యవసాయ సేద్యం చేయాలని, మార్కెట్ నందు డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయాన్ని వ్యాపారంల చేయాలని రైతులకి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా రైతులు వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవడం కోసం ప్రకృతి సేద్యాన్ని అలవర్చుకోవాలని తద్వారా నాణ్యమైన సుస్థిర దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న వ్యవసాయ విధానాలకు అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులను తెలుసుకొని వాటిని వ్యవసాయంలో అనుసరించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ వ్యవసాయంలో సుస్థిరమైన నాణ్యమైన దిగుబడులు సాధించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా, చింతలపూడి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వై సుబ్బారావు గారు, కామవరపుకోట తహసీల్దార్ ఎలీషా, మండల వ్యవసాయ అధికారి ముత్యాలరావు, ఉద్యానవ న శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ.. 24-09-26.

Day wise Rainfall (in mm) of NTR District on 23/09/2026(8:30AM) to 24/09/2026(8:30AM)

| Sl.No. | Mandal | Rainfall |
|---|---|---|
| 1 | Tiruvuru | 129.0 |
| 2 | Gaddamanugu konduru | 124.4 |
| 3 | Mylavaram | 118.8 |
| 4 | Veerullapadu | 111.8 |
| 5 | Kanchikacherla | 108.0 |
| 6 | Reddigudem | 104.8 |
| 7 | Atlapragada konduru | 102.4 |
| 8 | Vissannapeta | 100.4 |
| 9 | Penuganchiprolu | 98.6 |
| 10 | Nandigama | 98.4 |
| 11 | Vijayawada (Rural) | 94.2 |
| 12 | Gampalagudem | 94.0 |
| 13 | Vijayawada Central | 92.2 |
| 14 | Vijayawada West | 92.2 |
| 15 | Vijayawada East | 91.4 |
| 16 | Vijayawada North | 88.8 |
| 17 | Chandarlapadu | 87.6 |
| 18 | Ibrahimpatnam | 86.2 |
| 19 | Vatsavai | 82.6 |
| 20 | Jaggaiahpeta | 74.4 |
| District Total | | 1980.2 |
| District Average | | 99.01 |

- తీరం దాటిన తీవ్రవాయుగుండం

రాత్రి 11 నుంచి 1 గంట మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటిన తీవ్ర వాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 3కిమీ వేగంతో కదిలిన తీవ్ర వాయుగుండం మరో 12 గంటలపాటు తీవ్రవాయుగుండంగా కొనసాగనుంది ఆతదుపరి 24 గంటలలో క్రమంగా బలహీనపడే అవకాశం తీరం దాటినప్పటికి 48 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి నేడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ప్రఖర్ జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణ సంస్థ. గడిచిన 24 గంటల్లో అత్యంత భారీ వర్షాలు నమోదు 80 ప్రాంతాల్లో 100మిమీకు పైగా వర్షపాతం రికార్డు ఆకస్మిక వరదలు పట్ల లోతట్టు ప్రాంత అప్రమత్తంగా ఉండాలి క్షేత్రస్థాయిలో అధికారులు హైఅలెర్ట్‌గా ఉండాలి దిప్రఖర్ జైన్,ఎండీ విపత్తు నిర్వహణ సంస్థ

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులకు కీలక ఆదేశాలు

**విజయవాడ: 24.9.3026 :** జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి.అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.వర్షం కురుస్తున్న సమయంలోనే అధికారులు రైన్ కోట్లు ధరించి క్షేత్రస్థాయిలో పర్యటించాలి ప్రజలకు భరోసా కల్పించాలి.లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తిరువూరు, జగ్గయ్యపేట, విజయవాడ పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షితంగా తరలించాలి. పునరావాస కేంద్రాల వివరాలను తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేసి, అక్కడ సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. ఇప్పటికే పొంగిన కట్టలేరు, మున్నేరు, పాలేరు వాగుల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. కోతులవాగు, నల్లవాగు, పులివాగు, బుడమేరు పరిస్థితులను జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించాలి. పరిస్థితి చేయిదాటిన తర్వాత చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని, ముందస్తు చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు, కాలువలు, చెరువుల పరిస్థితుల్లో మార్పులను గుర్తించిన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. జగ్గయ్యపేట ఊర చెరువు ప్రాంతాన్ని వెంటనే పరిశీలించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలి. జిల్లాలోని అన్ని చెరువులను, వాటి కట్టల స్థితిగతులను పరిశీలించి ఎక్కడైనా గండ్లు పడే అవకాశం ఉంటే తక్షణమే చర్యలు చేపట్టాలి. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి. విజయవాడ పట్టణంలో నీరు చేరే ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి నిరంతరం పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలి.జలహారతి పనులు చేపట్టిన ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచే పరిస్థితి ఉందా లేదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలి. జిల్లాలోని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి వర్షాల పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి.

ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

# విద్యార్థుల ఆధార్ నవీకరణకు ప్రత్యేక శిబిరాలు

- సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 20 వరకు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



**విజయవాడ: సెప్టెంబర్ 24, 2026 :** ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆధార్ వివరాల నవీకరణకు ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని విద్యార్థులతో పాటు మ్యాండటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (వీడీఖ) చేయించుకోవాల్సిన విద్యార్థులకు ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా ఆధార్ సేవలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఆధార్ సంబంధిత సేవలను మరింత చేరువ చేసేందుకు స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోనే ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, విద్యార్థులందరికీ నూరు శాతం ఎంబియు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. శిబిరాల్లో ప్రతిరోజూ అందించిన ఆధార్ సేవల వివరాలను సేకరించి, కార్యక్రమం పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లాలో అవసరమైన పాఠశాలలను శిబిరాల నిర్వహణకు ఎంపిక చేసి, ఆధార్ కిట్లు, సిబ్బంది, ఇతర అవసరమైన సదుపాయాలను సమకూర్చనున్నట్లు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్, ఇతర అవసరమైన ఆధార్ వివరాలను సకాలంలో నవీకరించుకోవాలని సూచించారు.జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీ చేయడమైనది.

# స్పోకింగ్ పాయింట్లు

వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తిరువూరు మండలం, చింతపాడులో పర్యటించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గాలివానకు ధ్వంసమైన ఇళ్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే బాధిత కుటుంబాలను పరామర్శించి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని భరోసా బాధితులకు తక్షణ సహాయం కోసం అధికారులకు ఆదేశాలు పునరావాస కేంద్రాలను పరిశీలించి భరోసా కల్పించిన కలెక్టర్, ఎమ్మెల్యే విద్యుత్ సరఫరాకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలుఅంటు వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందికి ఆదేశాలు స్వర్ణ గ్రామం యూనిట్‌గా ప్రజలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశాలు స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించి దిశానిర్దేశం చేసిన కలెక్టర్ లక్ష్మీశ. అవసరమైతే శిబిరాలను పెంచాలని ఆదేశాలు



# వర్షాల వేళ పంటల పరిస్థితిపై జేసీ ఇలక్కియ పరిశీలన



- క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్
- పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

**జగ్గయ్యపేట/సెప్టెంబర్ 24, 2026 :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి తదితర పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో పర్యటించి పత్తి పంటలను పరిశీలించారు. వర్షాల కారణంగా పంటలపై పడుతున్న ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల కారణంగా పంటలకు ఏదైనా నష్టం సంభవించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాలని, రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి నీటి పారుదలకు అవసరమైన చర్యలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ లింగాల వంతెనను పరిశీలించి అక్కడి పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వంతెనలు, వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెరువు ప్రాంతాన్నిపరిశీలించారు. చెరువులో నీటి నిల్వ, నీటి ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో నందిగామ ఆర్‌డీవో జి.అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.(సమాచార, పౌర సంబంధాల శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా ద్వారా జారీ)

## భారీ వర్షాలు, బలమైన గాలులతో దెబ్బతిన్న చింతలపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

- దెబ్బతిన్న ప్రతి ఇంటినీ వెంటనే ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలి
- పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమగ్రంగా సేకరించాలి
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.



**తిరువూరు సెప్టెంబర్ 24, 2026.** తిరువూరు మండలం చింతలపాడు గ్రామంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, వీచిన బలమైన గాలుల కారణంగా దెబ్బతిన్న గృహాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. గ్రామంలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, భారీ వర్షాలు, గాలుల కారణంగా నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. బాధితులు ఎవరూ అధైర్యపడవద్దని, నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. చింతలపాడు గ్రామంలో సుమారు 70 గృహాలు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో దెబ్బతిన్న ప్రతి ఇంటిని వెంటనే ఎన్యుమరేషన్ చేసి, పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన గృహాల వివరాలతో సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, అర్హులైన బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. “వర్షాలు, గాలుల కారణంగా నష్టపోయిన ఒక్క బాధిత కుటుంబం కూడా నష్టపరిహారం విషయంలో మిగిలిపోకూడదు. ప్రతి ఇంటి నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించాలి” అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహారం, తాగునీరు తదితర అంశాలపై ఆరా తీశారు. వర్షాలు పూర్తిగా తగ్గే వరకు బాధితులు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, బాధితులకు సమయానుకూలంగా భోజనం, తాగునీరు అందించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గిన వెంటనే గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతోపాటు, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
ప్రత్యేకంగా డయేరియా, మలేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు వైద్య, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని వైద్య, పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామంలోని వాటర్ ట్యాంకులను పూర్తిగా శుభ్రపరిచి, క్లోరినేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.
ప్రజలు కనీసం వారం రోజుల పాటు కాచి చల్లార్చిన నీటినే తాగునీటిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, చెరువులు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు నిరం తరం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా వాగులు, చెరువులు మరియు నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని హెచ్చరించారు. పిల్లలు, వృద్ధులు, ఇతరులు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనంతరం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో పర్యటించి వర్షాలు, గాలుల కారణంగా దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు. బాధిత కుటుంబా లతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ వారికి భరోసా కల్పించారు. నష్టపోయి న ప్రతి కుటుంబానికి అర్హత మేరకు నష్టపరి హారం అందేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పి స్తామని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
గ్రామంలో పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవస రమైన సేవలను ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. ఈ పర్యటనలో తిరువూరు ఆర్డీవో అరవ కుమార్, తహసిల్దార్ డి.చంద్రమౌళి, ఎంపీడీవో రవిబాబుతో పాటు రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, తదితరశాఖల అధికారులు పాల్గొన్నా రు. జిల్లా సమాచార శాఖ విజయవాడ నుండి జారీచేయడమైనది

## విజయవాడ మేయర్ సీటు కోసం పవన్ కళ్యాణ్ పై ఒత్తిడి.

- బెజవాడ మేయర్ పీఠంపై జనసేన గురి
- కూటమిలో మేయర్ పదవి ఎవరికి కొనసాగుతున్న చర్చ
- మేయర్ సీటు జనసేనకు వస్తే పెనుగొండకే ఛాన్స్



**విజయవాడ:** బెజవాడ నగర రాజకీయాల్లో మేయర్ పీఠం చుట్టూ కొత్త చర్చ మొదలైంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయవాడ మేయర్ పదవిని జనసేన కోరుకునే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్న వేళ.. మేయర్ అభ్యర్థిగా పెనుగొండ సుబ్బారాయుడు పేరు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది. కూటమిలో మేయర్ పదవి ఏ పార్టీకి దక్కుతుందన్న అంశం ఇంకా స్పష్టతకు రాకపోయినా.. జనసేనకు అవకాశం వస్తే సుబ్బారాయుడు పేరును పరిశీలించే చాన్స్ ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. అయితే, తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం, కూటమి సమన్వయంపై ఆధారపడి ఉంటుంది. పెనుగొండ సుబ్బారాయుడికి రాజకీయాల కంటే ముందే సుదీర్ఘమైన వృత్తి, సామాజిక సేవా నేపథ్యం ఉంది. ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్‌గా నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన ఆయన.. ఆర్థిక, పన్నులు, కార్పొరేట్ పాలన, ఆర్థిక మార్కెట్లకు సంబంధించిన వ్యవహారాల్లో పనిచేశారు. దక్షిణ భారత ప్రాంతీయ మండలి కమిటీల్లోనూ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రాంతీయ ప్రత్యక్ష పన్నుల సలహా కమిటీలో సభ్యుడిగా కూడా పనిచేశారు. ఈ నేపథ్యంలో ఆర్థిక, పరిపాలనా అంశాలపై ఆయనకు ఉన్న అనుభవాన్ని మేయర్ పదవికి అనుకూల అంశంగా ఆయన వర్గం ప్రస్తావిస్తోంది. సుబ్బారాయుడి సామాజిక ప్రస్థానం కూడా ఆయనకు మరో బలంగా కనిపిస్తోంది. ఆర్యవైశ్య మహాసభలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన.. 2018 నుంచి 2020 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం గౌరవ అధ్యక్షుడిగా కొనసాగారు. భవన నిర్మాణ కమిటీ చైర్మన్‌గా, వాసవి సత్ర సముదాయాలకు ఆర్బిట్రేటర్‌గా, చైతన్య తపోవనం గౌరవ అధ్యక్షుడిగా, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ గౌరవ అధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు చేపట్టారు. విజయవాడ క్లబ్ మాజీ కోశాధికారిగా కూడా సేవలందించారు. దీంతో సంస్థాగత నిర్వహణతో పాటు సామాజిక వర్గాల్లో ఆయనకు ఉన్న పరిచయాలు రాజకీయంగా ఉపయోగపడతాయన్న చర్చ జరుగుతోంది. లయన్స్ క్లబ్ తోనూ పెనుగొండ సుబ్బారాయుడికి సుదీర్ఘ అనుబంధం ఉంది. దాదాపు 38 ఏళ్లకు పైగా లయన్స్ సంస్థతో కలిసి పనిచేస్తున్న ఆయన.. జిల్లా స్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. విజయవాడ ఈస్ట్ లయన్స్ కంటి ఆసుపత్రి గౌరవ చైర్మన్‌గా వ్యవహరించారు. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం, చార్టెడ్ అకౌంటెన్సీ విద్యార్థులకు విద్యా సహాయం చేస్తున్నారు. ముషీరాబాద్ ఆర్యవైశ్య హాస్టల్‌కు దాత-చైర్మన్‌గా, విజయవాడ ఆర్యవైశ్య హాస్టల్‌కు దాత-కన్వీనర్‌గా సేవలు అందిస్తున్నారు. ఈ సేవా నేపథ్యం మేయర్ అభ్యర్థిత్వానికి అదనపు బలంగా మారుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయంగా చూస్తే.. పెనుగొండ సుబ్బారాయుడి ప్రయాణం జనసేనతోనే ప్రారంభమైంది. పవన్ కల్యాణ్ సేవా దృక్పథం తనను ప్రభావితం చేసిందని చెబుతూ.. 2025 జూలై 10న జనసేనలో చేరారు. ఆ తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ.. పార్టీ నిర్మాణ సారథుల సమాచార సెంట్రల్ కమిటీలో సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో ఆయన కూడా ఒకరుగా పార్టీకి సంబంధించిన సమాచార సేకరణ, క్రోడీకరణలో భాగస్వామిగా ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా కొత్తగా కనిపించినప్పటికీ.. సంస్థాగత నిర్వహణలో ఉన్న సుదీర్ఘ అనుభవాన్ని పార్టీ కార్యక్రమాల్లో వినియోగించుకునే అవకాశం ఆయనకు కలిసొచ్చే అంశంగా మారవచ్చు. అయితే అసలు ప్రశ్న విజయవాడ మేయర్ పీఠం జనసేనకు దక్కుతుందా? అన్నదే. కూటమి పార్టీల మధ్య స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం, సీట్ల పంపకం ఎలా ఉండబోతుందన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ మేయర్ పదవి జనసేనకు కేటాయించే పరిస్థితి వస్తే.. పార్టీకి సామాజిక పరిచయాలు, సంస్థాగత అనుభవం, ఆర్థిక-పరిపాలనా అవగాహన కలిగిన అభ్యర్థి అవసరం ఉండొచ్చన్న చర్చ నేపథ్యంలో పెనుగొండ సుబ్బారాయుడు పేరు పరిశీలనలోకి వచ్చే అవకాశముంది. అయితే మేయర్ అభ్యర్థిగా ఆయన పేరుపై అధికారిక నిర్ణయం వెలువడాల్సి ఉంది. దీంతో బెజవాడ మేయర్ పీఠంపై జనసేన కర్చీఫ్ వేసింది. పెనుగొండ సుబ్బారాయుడికి గ్రీన్ సిగ్నల్ వస్తుందా? అన్నది ఇప్పుడు విజయవాడ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

## రోజూ మధ్యాహ్నం వరకు నిద్రిస్తున్నారా అయితే జాగ్రత్త హెచ్చరిస్తున్న నిపుణులు



ఈ రోజుల్లో చాలామంది యువత రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండడం, మధ్యాహ్నం వరకు నిద్రపోవడం, సాయంత్రం లేదా రాత్రి వ్యాయామం చేయడం వంటి జీవనశైలికి అలవాటు పడుతున్నారు. బయటకు చూస్తే ఇది సాధారణ అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడియారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది. డాక్టర్ అపాయింట్‌మెంట్ బుక్ చేయండికార్యకలాపాలపై ప్రభావం.. ప్రతిరోజూ మధ్యాహ్నం నిద్రలేచే అలవాటు ఉంటే శరీరం ఆ సమయాన్నే ఉదయంగా భావించే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయడం సమస్యను మరింత పెంచుతాయి. వ్యాయామం వల్ల శరీర ఉష్ణోగ్రత, చురుకుదనం పెరుగుతాయి. నిద్రకు కొద్ది గంటల ముందు తీవ్రమైన వ్యాయామం చేస్తే శరీరం వెంటనే విశ్రాంతి స్థితిలోకి వెళ్లలేదు. దీంతో నిద్ర ఆలస్యమై, మరుసటి రోజు మేల్కొనే సమయం కూడా వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ చక్రం కొనసాగితే ఏకాగ్రత తగ్గడం, సంభాషణల సమయంలో దృష్టి నిలపలేకపోవడం, చదివిన విషయాన్ని సరిగ్గా గ్రహించలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. డిక్షనరీలు శోధించండిరోజువారీ అలవాట్లను మార్చాలి.. ఈ పరిస్థితిని సరిచేసుకోవడానికి జీవ గడియారానికి అనుగుణంగా రోజువారీ అలవాట్లను మార్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత మొదటి గంట లేదా రెండు గంటల్లో సహజమైన పగటి వెలుతురులో కొంత సమయం గడపడం శరీర గడియారాన్ని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. వీలైనంత వరకు వ్యాయామాన్ని రోజులో ముందుగానే పూర్తి చేయడం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తీవ్రమైన వ్యాయామాన్ని ముగించడం మంచిది. రాత్రి సమయం దగ్గరపడే కొద్దీ కాంతిని తగ్గించడం, ఫోన్ వినియోగాన్ని తగ్గించడం, అధిక ఉద్దీపన కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండడం కూడా నిద్రకు శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి. అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడియారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది. డాక్టర్ అపాయింట్‌మెంట్ బుక్ చేయండిశరీరం ఆ సమయాన్నే ఉదయంగా భావించే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా వ్యాయామం చేయడం సమస్యను మరింత పెంచుతాయి. వ్యాయామం వల్ల శరీర ఉష్ణోగ్రత, చురుకుదనం పెరుగుతాయి. నిద్రకు కొద్ది గంటల ముందు తీవ్రమైన వ్యాయామం చేస్తే శరీరం వెంటనే విశ్రాంతి స్థితిలోకి రోజుల్లో చాలామంది యువత రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండడం, మధ్యాహ్నం వరకు నిద్రపోవడం, సాయంత్రం లేదా రాత్రి వ్యాయామం చేయడం వంటి జీవనశైలికి అలవాటు పడుతున్నారు. బయటకు చూస్తే ఇది సాధారణ అలవాటుగానే అనిపించినప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. పరిస్థితిని సరిచేసుకోవడానికి జీవ గడియారానికి అనుగుణంగా రోజువారీ అలవాట్లను మార్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. నిద్రలేచిన తర్వాత మొదటి గంట లేదా రెండు గంటల్లో సహజమైన పగటి వెలుతురులో కొంత సమయం గడపడం శరీర గడియారాన్ని క్రమబద్ధం చేయడంలో సహాయపడుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తే.. శరీరాన్ని సిద్ధం చేయడంలో సహాయపడతాయి. ఆధారంగా పనిచేస్తుంది. నిద్ర, మెళకువ సమయాలు పదేపదే మారిపోతే ఈ గడియారం కూడా గాడి తప్పే అవకాశం ఉంటుంది. అలవాటుగానే అనిపించిన ప్పటికీ, శరీరంలోని సహజ జీవ గడియారంపై దీని ప్రభావం పడుతుంది. ఏకాగ్రతకు అనుకూలమైన సమయాలు మారిపోవడంతో చదువులు, పని, సమావేశాలు వంటి రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. నిద్ర, మెళకువ, హార్మోన్ల విడుదల, ఏకాగ్రత వంటి అనేక ప్రక్రియలను నియంత్రించే అంతర్గత గడియారం వెలుతురు, శారీరక చురుకుదనం, రోజువారీ అలవాట్ల ఆధారంగా పనిచేస్తుంది. సమయానికి నిద్రపోయే ప్రయత్నం చేసినప్పటికీ ఏకాగ్రత లోపించడం, మానసిక స్థితి తగ్గడం లేదా నిరంతరం అలసటగా అనిపి ంచడం కొనసాగితే దాన్ని సాధారణ జీవనశైలి లో భాగంగా నిర్లక్ష్యం చేయకూడదు. శరీర గడియారం సరిగా పనిచేయకపోవడం కూడా ఇందుకు ఒక కారణం అవుతుంది. ముఖ్యంగా యువతలో నిద్ర, వ్యాయామం, పగటి వెలుతురు వంటి అంశాలకు సరైన సమయాన్ని కేటాయించడం మెదడు పనితీరుకు ఉపయోగప డుతుంది. పగలు--రాత్రి సహజ క్రమానికి శరీర గడియారాన్ని అనుసంధానం చేయడం ఏకాగ్రత, మానసిక ఆరోగ్యం, దీర్ఘకాలిక మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకం గా మారతాయని నిపుణులు చెబుతున్నారు.

## వేడిగా ఉన్న వాతావరణంలో ఎక్కువ సేపు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే ఏం చేయాలంటే



వేడి వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువసేపు గురికావడం వల్ల శరీర ఉష్ణోగ్రత ప్రమాదకర స్థాయికి పెరిగి వడదెబ్బకు దారితీస్తుంది. అయితే వడదెబ్బ తీవ్రమయ్యే ముందే శరీరంలోని జీర్ణవ్యవస్థపై వేడి ప్రభావం చూపే అవకాశం ఉంది. అధిక వేడి కారణంగా శరీరాన్ని చల్లబరచేందుకు చర్మం వైపు రక్తప్రసరణ ఎక్కువగా మళ్లుతుంది.
దీంతో పొట్ట, పేగులకు చేరే రక్తప్రసరణ తగ్గి జీర్ణక్రియపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిని కొన్నిసార్లు థర్మల్ లీక్ గా పేర్కొంటారు. ఇది అధికారిక వైద్య నిర్ధారణ కాదు. తీవ్రమైన వేడి వల్ల పేగు ల రక్షణ పొర దెబ్బతిని వాటి పనితీరులో మార్పులు వచ్చే పరిస్థితిని వివరించేందుకు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. అధిక వేడి కారణంగా జీర్ణక్రియ మందగించడంతోపాటు పొట్ట, పేగుల అంతర్గత పొరపై కూడా ప్రభావం పడు తుంది. పేగుల రక్షణ వ్యవస్థ బలహీనపడడం వల్ల జీర్ణవ్యవస్థలో అసౌకర్యం, వాపు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. వడదెబ్బకు ముందే ఆకలి తగ్గడం, వికారం, కడుపులో మంట లేదా నొప్పి, పొట్ట ఉబ్బరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన వేడి సమయంలో ఇలాంటి జీర్ణ సంబ ంధిత మార్పులను నిర్లక్ష్యం చేయకుండా శరీరం లో వేడి ఒత్తిడికి సంబంధించిన సంకేతాలుగా గుర్తించడం అవసరం. నీరు, లవణాలు బయటకు.. వేడి వాతావరణంలో చెమట ద్వారా శరీరం నుంచి పెద్ద మొత్తంలో నీరు, లవణాలు బయటకు వెళ్లడం వల్ల నిర్జలీకరణం ఏర్పడుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మరింత ప్రభావితమవుతుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినడం కూడా పేగుల పనితీరుపై ఒత్తిడిని పెంచుతుంది. తీవ్రమైన వేడి వల్ల పేగుల రక్షణ పొర మరింత దెబ్బ తినే అవకాశం ఉండడంతో వాపు వంటి ప్రతిచర్యలు కూడా ఏర్పడతాయి. బయట ఎక్కువసేపు పనిచేసేవారు, క్రీడాకారులు, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడేవారు, వేడి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పిల్లలు ఈ ప్రభావాలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. ద్రవాలను అధికంగా తీసుకోవాలి.. వేడి వాతావరణంలో జీర్ణవ్యవస్థను కాపాడుకోవాలంటే తగినంత నీరు తాగుతూ శరీరంలో ద్రవాల లోటు రాకుండా చూసుకోవాలి. అవసరమైన సందర్భాల్లో ఎలక్ట్రోలైట్లను భర్తీ చేయాలి. తీవ్రమైన వేడి సమయంలో అధికంగా, భారంగా ఉండే ఆహారాన్ని తగ్గించి, నీరు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మద్యం తీసుకోవడాన్ని పరిమితం చేయడం కూడా అవసరం. నిరంతర వాంతులు, తీవ్రమైన నిర్జలీకరణం, గందరగోళం, శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తే పరిస్థితి అత్యవసరంగా మారే అవకాశం ఉన్నందున వెంటనే వైద్య సహాయం పొందాలి.

## కిడ్నీ కాపాడుకో జీవితాన్ని నిలబెట్టుకో



కిడ్నీ రోగ పీడితులు లేని ఊళ్లు లేవు. ముదిరితే కానీ బయటపడకపోవడం, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించడం, అవగాహన లోపం వల్ల కిడ్నీ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కిడ్నీ సమస్యల వల్ల ఇతర రోగాలూ వస్తున్నాయి. కొందరిలో కిడ్నీ వ్యాధి ముదిరి డయాలసిస్ లేదా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వస్తోంది. సమస్యను గుర్తించకపోతే ఇతర ప్రధాన అవయవాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. కిడ్నీ సమస్యలు ప్రధానంగా 2రకాలుమన శరీరంలో జరిగే జీవ క్రియల్లో ఏర్పడ్డ మలినాలన్నీ చేరిన రక్తాన్ని వడకట్టి వేరు చేసే యంత్రాలు కిడ్నీలు. ఇవి విరామం లేకుండా పని చేస్తూనే ఉంటాయి. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు రక్తపోటును నియంత్రిస్తాయి. ఖనిజ లవణాల సమతుల్యతను కాపాడతాయి. ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కిడ్నీల పనితీరు మందగిస్తే ఈ విధులన్నీ నెమ్మదిస్తాయి. ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి కిడ్నీల ఆరోగ్యాన్ని కనిపెట్టుకుంటూ, కాపాడుకుంటూ ఉండాలి. సాధారణంగా కిడ్నీలకు వచ్చే వ్యాధులను రెండు వర్గాలుగా విభజిస్తారు1. క్రానిక్ కిడ్నీ డిసీజ్దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు చాలా నెమ్మదిగా ప్రభావం చూపుతాయి. సమస్య కనీసం మూడు నెలలు దాటితే దానిని దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి లేదా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) అంటారు. ఈ దీర్ఘకాలిక మూత్ర పిండ సమస్యలు నెమ్మదిగా ప్రభావం చూపించడం వల్ల వ్యాధి చివరి దశకు చేరినప్పుడు లక్షణాలు బయటపడతాయి. అప్పటికే జరగరాని నష్టం జరిగిపోతుంది. అందుకే ఈ సీకేడీని ‘నిశబ్ద వ్యాధి’ అని కూడా అంటారు. దీర్ఘకాలిక కిడ్నీ సమస్యల వల్ల గుండె, మెదడు, పేగులు, రక్తం, ఎముకలు ప్రభావితమవుతాయి. ఎక్యూట్ కిడ్నీ డిసీజస్.. ఆరోగ్యంగా ఉన్న మనిషిలో అకస్మాత్తుగా లేదా అతి తక్కువ సమయంలోనే కిడ్నీ వ్యాధి బారిన పడుతుంది. ఉదాహరణకు కిడ్నీ ఇన్‌ఫెక్షన్, బీపీ తగ్గితే కిడ్నీకి రక్త సరఫరా తగ్గిపోవడం మొదలైనవి. ఇలాంటి సమస్యలను ఎక్యూట్ ట్యుబులర్ నెక్రోసిస్ (ఏటీఎన్) అంటారు. కొన్ని రకాల మందుల వల్ల కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది. ఇవి విరామం లేకుం డా పని చేస్తూనే ఉంటాయి. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు రక్తపోటును నియంత్రిస్తాయి. ఖనిజ లవణాల సమతుల్యతను కాపాడతాయి. ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. కిడ్నీల పనితీరు మందగిస్తే ఈ విధులన్నీ నెమ్మదిస్తాయి. కిడ్నీలో ఏర్పడే రాళ్లు లేదా పెయిన్ కిల్లర్స్ ప్రభావంతో ‘పాపిలా’ అనే భాగం విడిపోయి నాళంలో అడ్డుపడుతుంది. అందువల్ల కిడ్నీ పనితీరు ఇంకా తగ్గిపోతుంది. కిడ్నీలో ఉండే ఫిల్టర్లు (గ్లోమరులస్) ఇన్‌ఫ్లమేషన్‌కు గురైనప్పుడు ‘గ్లోమలార్ నెఫ్రైటర్స్’ ఏర్పడుతుంది. దీని వల్ల కూడా కిడ్నీ పనితీరు తగ్గిపోతుంది

## అండర్-15 ఆసియాకప్ పోటీలకు వరంగల్ క్రీడాకారిణి ఎంపిక




హనుమకొండ చౌరస్తా : అండర్-15 ఆసియాకప్ పోటీల్లో ఇండియన్ సాఫ్ట్‌బాల్ జట్టులో ఆడేందుకు వరంగల్ క్రీడాకారిణి వేల్పుల సాయివర్షిని ఎంపిక అయ్యింది. చైనాలో అక్టోబర్ 12 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 5వ అండర్-15 ఉమెన్స్?? సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె పాల్గొననుందని హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలవడంతో ఆమె క్రీడాకారిణిని అభినందించారు. సీపీ మాట్లాడుతూ ఇండియన్ టీంకు సాయివర్షిని ఎంపిక కావడం అభినందనీయమని కొనియాడారు. సాయివర్షినినీ క్రీడాకారిణిగా ఎదిగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, కోచ్ పోలేపాక వినయ్ , సాయివర్షిని తండ్రి అనిల్, అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్ ఉన్నారు.

# మిక్స్‌డ్ రీలేలో రజతం.. మారథాన్‌లో సీమకు చరిత్రాత్మక కాంస్యం..!

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. ఐదో రోజు షూటర్లు వెండి వెలుగులు విరజిమ్మగా.. అథ్లెట్లు కూడా పోడియంపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పది వేల మీటర్ల పరుగులో సీమా కుమారి కంచు మోత మోగించింది. సీమ కాంస్యం అందుకున్న ఇరవై నిమిషాల్లోనే మిక్స్‌డ్ రీలే(4ఐ400 మీటర్ల) ఫైనల్లో భారత బృందం రజతం ఒడిసిపట్టింది. ఫలితంగా భారత్ ఖాతాలో 17 పతకాలు చేరాయి.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పతకపోరులో దూసుకెళ్తున్నారు. మిక్స్‌డ్ రీలే (4ఐ400 మీటర్ల) విభాగంలో . మిక్స్‌డ్ విభాగం ఫైనల్లో పూవమ్మ రాజు, విశాల్ థెన్నరసు, విథ్యా రామరాజు, మను టీఎస్‌లు రెండో స్థానంతో రజతం గెలుపొందారు. గురువారం ఫైనల్లో.. విథ్యా, విశాల్ చిరుతలా పరుగెత్తారు. వీరి కృషి ఫలితంగా ఈ టోర్నీలో తమ రికార్డును కాపాడుకుంది మిక్స్‌డ్ రీలే







బృందం. ఇదివరకు 2018లో స్వర్ణం, 2022 ఎడిషన్‌లో భారత టీమ్ రజతం గెలుపొందింది.

## పాకిస్థాన్‌తో ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. ఆ ఉద్విగ్న క్షణాలకు 19 ఏళ్లు..!



పురుషుల టీ20 ప్రపంచకప్‌ను ఒకటి కాదు ఏకంగా మూడుసార్లు ముద్దాడింది భారత జట్టు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడం చిన్న విషయమేమీ కాదు. కానీ, అప్పుడప్పుడే పొట్టి క్రికెట్ వైపు అడుగులు పడుతున్న వేళ 'మెన్ ఇన్ బ్లూ' తొలిసారి ఈ ఐసీసీ ట్రోఫీని అందుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయమే. తొలిసారి నిర్వహించిన ఈ మెగా టోర్నీలో జులపాల ఎంఎస్ ధోనీ సారథ్యంలోని టీమిండియా అబ్బురపరిచే ఆటతో కప్‌ను ఒడిసిపట్టింది. అది కూడా ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో పాకిస్థాన్‌ను ఓడించి. టీమిండియా, ధోనీ ఘనతల్లో కలకాలం నిలిచిపోయిన ఈ మొట్టమొదటి పొట్టి వరల్డ్‌కప్ విజయానికి సరిగ్గా నేటితో 26 ఏళ్లు.క్రికెట్‌లో ఇప్పుడు టీ20లదే హవా. బ్యాటర్ల వీరకొట్టుడు, ఉత్కంఠ పోరాటాలు, ఆఖరి ఓవర్ థ్రిల్లర్.. అబ్బో ఈ ఆట ఇచ్చే కిక్కే వేరు. అయితే.. 2007లోనే క్రికెట్ ప్రియులకు అసలు సిసలైన టీ20 మజాను పంచింది టీమిండియా. ఆ ఏడాది ఐసీసీ తొలిసారిగా ప్రవేశపెట్టిన పొట్టి వరల్డ్‌కప్‌ను సంచలన ఆటతో లేని ధోనీ సారథ్యంలోని భారత జట్టు గెలుపొందింది. సెమీస్‌కు ముందు ఇంగ్లండ్‌పై యువరాజ్ సింగ్ ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లతో చరిత్ర సృష్టించగా.. పాకిస్థాన్‌తో ఫైనల్ మరింత థ్రిల్‌నిచ్చింది. నరాలు తెగే ఉత్కంఠ రేపిన ఫైనల్లో జోగిందర్ శర్మ వేసిన ఆఖరి ఓవర్‌ను, శ్రీశాంత్ పట్టిన సూపర్ క్యాచ్‌ను భారత అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.



## భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదు.. మమల్ని ఎదుర్కొనే అనుభవమూ లేదు..!

ఫిఫా వర్డ్‌కప్ వేళ టీవీలకు అర్ధ రాత్రిళ్లు మేల్కొని టీవీలకు అతుక్కున్న భారతీయులు స్వదేశంలో బ్రెజిల్‌తో మ్యాచ్‌కోసం కోటి కళ్లతో ఎదురు చూస్తున్నారు. మాజీ ఛాంపియన్ అయిన ఈ దక్షిణ అమెరికా జట్టుతో ఫ్రెండ్లీ పోరు తమకు బోల్డెంత కిక్ ఇస్తుందని అనుకుంటున్నారు. విదేశీ స్టార్లను ప్రత్యక్షంగా చూసే రోజు సమీపిస్తుండగా బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి సంచలన వ్యాఖ్యలు చేశాడు. కోల్‌కతాలో అక్టోబర్ 3న జరుగనున్న మ్యాచ్‌ను ఉద్దేశించి గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదని అన్నాడు. సాకర్‌లో మనదేశం వెనకబడడానికి గల కారణాలను, కొత్తతరం ఆటగాళ్ల కోసం కీలక సూచనలు చేశాడు.భారత్, బ్రెజిల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు గడువు దగ్గరపడుతోంది. అక్టోబర్ 3వ తేదీన కోల్‌కతాలో ఇరుజట్లు ఫ్రెండ్లీగా తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు బ్రెజిల్ కోచ్ కార్లో అన్సెలొట్టి త్వరలోనే భారత్ రానున్నాడు. కోల్‌కతాను చూసేందుకు ఆతృతగా ఉన్నానని పేర్కొన్న కార్లో.. భారత్‌లో ఫుట్‌బాల్ సంస్కృతి లేదంటున్నాడు. బ్రిస్బేన్‌లో మీడియాతో మాట్లాడిన కార్లో బ్రెజిల్‌లో అంతులేనంతగా ఫుట్‌బాల్ సంస్కృతి ఉందని చెప్పాడు. కానీ, ప్రపంచ స్థాయి జట్లను ఎదుర్కొనేంత అనుభవం టీమిండియాకు లేదని ఆయన కుండబద్దలు కొట్టేశాడు.

## ముంబై ఇండియన్స్ గూటికి ఆర్సీబీ కోచ్.. మనోడి ట్రాక్ రికార్డు తెలుసా..!




ఫ్రాంచైజీ క్రికెట్‌లో అదరగొడుతున్న ముంబై ఇండియన్స్‌కు కొత్త హెడ్‌కోచ్ వచ్చేశాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ ముంబై తదుపరి కోచ్‌గా ల్యూక్ విలియమ్స్ నియమితుల య్యాడు. కీట్లే లీసా స్థానంలో ఈ ఆస్ట్రేలియా దిగ్గజం త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. మహిళల క్రికెట్‌పై లోతైన అవగాహన, సుదీర్ఘ కోచింగ్ అనుభవమున్న విలియమ్స్ తమ జట్టును విజయవంతం చేస్తాడని ముంబై యాజమాన్యం భావిస్తోంది. కొత్త కోచ్‌గా అతడి నియామకాన్ని గురువారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది.మహిళల ప్రీమియర్ లీగ్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ ఐదో సీజన్‌లో కొత్త కోచ్ మార్గనిర్దేశనంలో ఆడనుంది. కీట్లే లీసా స్థానంలో ల్యూక్ విలియమ్స్ ముంబై హెడ్‌కోచ్‌గా నియమితులయ్యాడు. డబ్ల్యూపీఎల్‌లో ఆర్సీబీ తొలిసారి ట్రోఫీని ముద్దాడడంలో కీలకమైన విలియమ్స్ ఇకపై ముంబై విజయాల్లో భాగం కానున్నాడు. మహిళల బిగ్‌బాష్ లీగ్‌లోనూ అతడు స్ట్రయికర్స్ జట్టును వరసగా రెండుసార్లు (2022, 2023) ఛాంపియన్‌గా నిలిపాడు.

## బీసీసీఐతో దోస్తీ.. టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా 'ముత్తూట్ ఫిన్‌కార్ప్'..!




ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ పంట పండనుంది. బంగారంపై రుణాలతో అందరికీ చేరువైన ఈ సంస్థ భారత క్రికెట్ నియంత్రణ మండలితో దోస్తీకి సిద్ధమైంది. పలు సంస్థలను వెనక్కి నెట్టి భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులు దక్కించుకుందీ సంస్థ. వచ్చే రెండేళ్ల పాటు టీమిండియా జెర్సీలపై ముత్తూట్ పేరు తళుక్కుమననుంది. 'బ్లూ ముత్తూట్' పేరుతో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందీ కంపెనీ. అయితే.. స్వదేశంలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు మాత్రమే పరిమితం కానుందని సమాచారం.క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లో భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌గా కంపా, ఎస్‌బీఐ లైఫ్, చాట్‌జీపీటీలు ఉన్నాయి. ఇప్పుడు వీటి సరసన ముత్తూట్ ఫిన్‌కార్ప్ కూడా చేరనుంది. రెండేళ్ల కాలానికి బీసీసీఐతో ముత్తూట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అంటే.. 2028 మార్చి 31 వరకూ ఈ హోదాలో కొనసాగనుందీ కొచ్చికి చెందిన ఫైనాన్స్ కంపెనీ. అయితే.. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

## దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్.. కొరియాపై భారత్ విక్టరీ



టోక్యో: ఆసియా క్రీడల హాకీ ఈవెంట్‌లో ఇండియా దుమ్మురేపుతోంది. పూల్ ఏ నుంచి భారత జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఇవాళ దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా 8-2 గోల్స్ తేడాతో నెగ్గింది. భారత స్ట్రయికర్ దిల్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దిల్‌ప్రీత్‌తో పాటు అభిషేక్, శిలానంద్ లక్రా, సుఖ్‌జీత్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్, రాజిందర్ సింగ్ కూడా గోల్స్ చేశారు. ఆసియా గేమ్స్ చరిత్రలోనే తొలిసారి దక్షిణ కొరియాపై ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ విక్టరీతో ప్రస్తుతం పూల్ ఏ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు జపాన్‌తో భారత్ తలపడనున్నది.

## మిక్స్‌డ్ టీమ్ స్కీట్‌లో కాంస్యం గెలిచిన అనంత్ జీత్, పరినాజ్




న్యూఢిల్లీ: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఇండియాకు మరో పతకం వచ్చింది. షూటింగ్‌కు చెందిన మిక్స్‌డ్ టీమ్ స్కీట్ ఈవెంట్‌లో భారత జోడి అనంత్ జీత్ సింగ్ నరూకా, పరినాజ్ ధలీవాల్.. పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఆ బృందానికి కాంస్య పతకం వచ్చింది. ఫైనల్ రౌండ్‌లో ఇండియన్ జోడి 44 పాయింట్లు స్కోరు చేసి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు సిరీస్‌ల గేమ్‌లో ఇద్దరూ మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. ఓపెనింగ్ సిరీస్‌లో 14, 21, 29, 36 స్కోరు చేసిన ఆ జంట ఓ దశలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ చివరి రౌండ్‌లో 44 పాయింట్లు స్కోరు చేసి బ్రాంజ్ పతకాన్ని సొంతం చేసుకున్నారు. 138 సగటు స్కోరుతో అనంత్ జీత్, పరినాజ్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. దీంతో ఆసియా క్రీడల్లో షూటింగ్ విభాగంలో భారత పతకాల సంఖ్య 8కి చేరింది. షూటింగ్ ఈవెంట్‌లో ఇండియాకు నాలుగు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ దక్కాయి.

# 'జార్జ్ క్రిష్' కథానాయిక..



దర్శకుడు శ్రీను వైట్లతో హీరో శర్వానంద్ తొలిసారి సినిమా చేస్తున్నారు. వీరి కాంబోలో 'జార్జ్ క్రిష్' సినిమా పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి ఇందులో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరీకి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ బూస్టర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.



# విడుదల తేదీ వాయిదా

హీరో వెంకటేష్, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న వినోదాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం -- ఏకే47' విడుదల తేదీ మారింది. తొలుత ప్రకటించిన తేదీ కంటే వారం ఆలస్యంగా, ఈ చిత్రాన్ని అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. వినోదం, కుటుంబ భావోద్వేగాల సమ్మేళనంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేష్, సత్య, బ్రహ్మాజీ, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ ఎస్ సంగీతం అందిస్తున్నారు.

# 'పారడైజ్' సినిమా.. కేసీఆర్ పాత్రలో ఆకట్టుకున్న ప్రియదర్శి



హైదరాబాద్ : నాని హీరోగా నటించిన 'ది ప్యారడైజ్' సినిమా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం సోషల్ మీడియాలోనూ సందడి చేస్తోంది. ముఖ్యంగా ప్రియదర్శి పోషించిన ఎమ్మెల్యే శంకర్ పాత్రపై చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి తెలంగాణ రాజకీయ నాయకుడిని పోలిన గెటప్‌లో కనిపించినట్లు అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆయన హావభావాలు, మాటతీరు, తెలంగాణ యాస ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.కొన్ని సన్నివేశాల్లో మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పోలినట్లు అనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కేసీఆర్ ప్రసంగాల్లో కనిపించే శైలి, బాడీ లాంగ్వేజ్‌ను గుర్తు చేసేలా ప్రియదర్శి నటన ఉందంటూ అభిమానులు పోస్టులు చేస్తున్నారు. సినిమాలో ఆయన పాత్ర ఎలా సాగుతుంది? ఎలాంటి సన్నివేశాల్లో కనిపిస్తారు? అన్నది తెరపై చూడాల్సిందే. అయితే సినిమా విడుదలైన వెంటనే ప్రియదర్శి పాత్రకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.



# 'ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది'.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు.ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను.

# 'కర్ణ'గా రాఘవ లారెన్స్

పెన్ మూవీస్ అధినేత జయంతి లాల్ గడా సమర్పణలో.. ఆర్‌వీ స్టూడియోస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్ అసోసియేషన్‌లో.. దర్శకుడు రమేష్ వర్మ నుంచి ఐదు భాషల్లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ఎపిక్ 'కర్ణ'. మహాభారతంలోని మహా వీరుడు కర్ణుడి మహాగాథ మరో సారి ఆవిష్కృతం కానుంది. ఈ మహా యోధుడి పాత్రలో నటుడు రాఘవ లారెన్స్ నటిస్తున్నారు. దర్శకుడు రమేష్ వర్మ తనదైన విజన్‌తో ఈ పురాణగాథను భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. రూ. 150 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో రూపొందుతోంది. ఐదు భాషల్లో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక ఎపిక్.. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది. భారీ సెట్స్, అద్భుతమైన వరల్డ్ డిజైన్స్, భారీ



యాక్షన్ సన్నివేశాలు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో 'కర్ణ' ప్రపంచాన్ని ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో ఆవిష్కరి స్తున్నారు. మహాభారత కాలం నాటి రాజ్యాలు, యుద్ధభూ ములు, భారీ యుద్ధ సన్నివేశాలు.. ఇలా ప్రతి అంశాన్ని అత్యంత గ్రాండ్‌గా రూపొంది స్తున్నారు. నిజమైన సెట్స్ వైభవానికి అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ.. ప్రేక్షకులను కర్ణుడి ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com